

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 02 జూన్, 2025 | 16 పేజీలు




# సన్న బియ్యం పంపిణీలో.. సవాలక్ష కొర్రీలు



- బియ్యం పొందాలంటే ఆరు సార్లు వేలి ముద్ర వేయాల్సిందే
- నేటి నుంచే ముందస్తు మూడు మాసాల సన్నబియ్యం పంపిణీ
- మారిన ఈ-పాస్ విధానంతో డీలర్లు ఆగమాగం..
- క్షేత్ర స్థాయిలో రేషన్ డీలర్లకు తప్పని తిప్పలు
- సర్వర్ మొరాయిస్తే మరింత గందరగోళం
- వెంటాడుతున్న సాంకేతిక సమస్యలు


2లో

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త : నేటి నుంచి ప్రతిష్టాత్మకంగా రేషన్ షాపుల్లో ప్రతిష్టాత్మకంగా మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీలో సవాలక్ష కొర్రీలు ఎదురు కానున్నాయి. ఒక రేషన్ కార్డు లబ్ధిదారుడు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ బియ్యంను పొందాలంటే ఒక కార్డు దారుడు ఆరు సార్లు బయో మెట్రిక్ మిషన్‌పై వేలి ముద్రలు వేయాల్సిందే. అది కూడా ఒక లబ్ధిదారుడు రేషన్ బియ్యం తీసుకుంటే తప్పా మరల బయోమెట్రిక్‌పై వేలి ముద్ర వేసినా ప్రయోజనం లేదు. దేశంలోనే ప్రప్రథమంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో ఒకేసారి మూడు మాసాల రేషన్ బియ్యంను పంపిణీ చేయడం ఇదే ప్రప్రథము. ఇంతటి ప్రతిష్టాత్మకంగా అడుగులు వేసిన ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎదురౌతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించే వైపు అడుగులు వేయకుండా ఈ-పాస్ విధానాన్ని అమలు చేస్తుంది.

## రాజన్న కోడెల సంరక్షణ సక్రమంగా చూడాలి



- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- 32 మందికి రెండు చొప్పున 64 కోడెల పంపిణీ
- కోడెల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను దగ్గరుండి ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్న కలెక్టర్ 16లో






















# సన్నబియ్యం పంపిణీలో సవాలక్ష కొర్రీలు

**బియ్యం పొందాలంటే ఆరు సార్లు వేలి ముద్ర వేయాల్సిందే**
**నేటి నుంచే ముందస్తు మూడు మాసాల సన్నబియ్యం పంపిణీ**
**మారిన ఈ-పాస్ విధానంతో డీలర్లు ఆగమాగం..**
**క్షేత్ర స్థాయిలో రేషన్ డీలర్లకు తప్పని తిప్పలు**
**సర్వర్ మొరాయిస్తే మరింత గందరగోళం**
**వెంటాడుతున్న సాంకేతిక సమస్యలు**

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త : నేటి నుంచి ప్రతిష్టాత్మకంగా రేషన్ షాపుల్లో ప్రతిష్టాత్మకంగా మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీలో సవాలక్ష కొర్రీలు ఎదురు కానున్నాయి. ఒక రేషన్ కార్డు లబ్ధిదారుడు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ బియ్యంను పొందాలంటే ఒక కార్డు దారుడు ఆరు సార్లు బయో మెట్రిక్ మిషన్‌పై వేలి ముద్రలు వేయాల్సిందే. అది కూడా ఒక లబ్ధిదారుడు రేషన్ బియ్యం తీసుకుంటే తప్పా మరల బయోమెట్రిక్‌పై వేలి ముద్ర వేసినా ప్రయోజనం లేదు. దేశంలోనే ప్రప్రథమంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో ఒకేసారి మూడు మాసాల రేషన్ బియ్యంను పంపిణీ చేయడం ఇదే ప్రప్రథము. ఇంతటి ప్రతిష్టాత్మకంగా అడుగులు వేసిన ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎదురౌతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించే వైపు అడుగులు వేయకుండా ఈ-పాస్ విధానాన్ని అమలు చేస్తుంది. దీంతో అటు రేషన్ డీలర్లు, ఇటు వినియోగదారులు ఈ-పాస్ విధానంలో నెలకొంటున్న సాంకేతిక సమస్యలతో అనేక తిప్పలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ-పాస్ మెషన్‌లో సర్వర్ మోరాయిస్తే ఆ రేషన్ డీలర్ పడే కష్టాలు అన్నీ.. ఇన్ని కావు. గతంలో ఒక రేషన్ కార్డు లబ్ధిదారుడు వేలి ముద్ర వేస్తే ఆ కుటుంబానికి సంబంధించిన బియ్యం ఒకే సారి తీసుకునే విధానం ఉండేది. నేటి నుంచి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యంను పొందే వినియోదారులు కేంద్ర ప్రభుత్వం యూనిట్ ఒక్కంటికి ఇచ్చే 5 కిలోలకు ఒకసారి, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే మరో కిలో బియ్యంకు బయో మెట్రిక్ మిషన్‌పై వేలి ముంద్ర వేయాల్సి వస్తుంది. అది కూడా మధ్యలో మరో వినియోగదారుడితో బయో మెట్రిక్ మిషన్‌పై వేలి ముద్ర వేస్తే తప్పా రెండో సారి వేలి ముద్రలు ఈ-పాస్ మిషన్ తీసుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఇచ్చే జూన్, జులై, ఆగస్టు మాసాలకు చెందిన బియ్యంను పొందాలంటే సదరు వినియోగదారుడు ఆరు పర్యాయాలు బయో మెట్రిక్‌పై రేషన్ డీలర్ల వద్ద వేలి ముద్రలు వేయక తప్పదు. ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం పొందుతామన్న సంతోషం ఎంత ఉందో అంతే మొత్తంలో బయో మెట్రిక్ విధానంలో సమస్యలు ఎదుర్కొనక తప్పదు. సమసయ్యలను అదిగమించేందుకు సంబంధిత అధికారులు చొరవ చూపాల్సిందే.

రేషన్ బియ్యం పంప్రపిణీపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మూడు నెలల కోటాను ఒకే సారి జూన్ మాసంలో పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఆయా రాష్ట్రాలకు కేటాయించిన బియ్యం నిల్వలను వెంటనే లిఫ్ట్ చేయాలని, నెలాఖరు నాటికి లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు గోదాముల నుంచి రేషన్ షాపులకు తరలించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేంద్ర, ఆహార, ప్రజా పంపిణీ శాఖ అన్ని రాష్ట్రాలకు ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా మూడు నెలల బియ్యం పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం హుటా హుటీన నిర్ణయం తీసుకోవడంపై రాష్ట్రంలో ప్రత్యేక చర్చకు దారి తీసింది. కరోనా సమయంలో సైతం ముందస్తు పంపిణీ చేయలేదు. యుద్ధ విపత్కర సమయంలో మాత్రమే ప్రజలకు ఆహార కొరత లేకుండా ఉండేందుకు ముందస్తు పంపిణీ నిర్ణయం తీసుకును పరిస్థితులు ఉన్నాయని, రానున్న వర్షాకాలంతో పాటు ప్రతికూల వాతావరణ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రజా పంపిణీ వ్యవస్థకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లుగా విశ్వసనీయ సమాచారం.

వినియోగదారులకు సన్నబియ్యం ముందస్తుగా పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం సక్రమంగానే ఉన్నా క్షేత్ర స్థాయిలో పంపిణీ చేయడంలో రేషన్ డీలర్లకు తలనొప్పిగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ఈ-పాస్ మిషన్ల ద్వారా బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల పంపిణీ చేపట్టింది. నూరు శాతం పారదర్శకంగా పంపిణీ వ్యవస్థను చేపట్టడంతో దేశంలోనే తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ అగ్రస్థానంలో నిల్చింది. ఈ-పాస్ మిషన్‌లో వినియోగారుడి రేషన్ కార్డు నెంబర్ లేదా ఆధార్ కార్డును నమోదు చేయడంతో ఆ కార్డులోని కుటుంబ సభ్యుల వివరాలు వచ్చేవి. అందులో పేరును ఎంపిక చేసుకుని రేషన్ డీలర్ సరుకులను పంపిణీ చేసేవారు. కానీ ఇటీవల తెంగాణ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిన నాటి నుంచి రేషన్ డీలర్లకు సమస్యలు ప్రారంభమయ్యాయి. ఈ-పాస్ మిషన్‌లు ఎప్పటికప్పుడు సర్వర్ ఆధునీకరణ పేరా పెనుమార్పులు తీసుకురావడంతో రేషన్ డీలర్లతో పాటు వినియోగదారులకు సైతం సవాల్‌గా మారింది. తాజాగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీలో ఈ -పాస్ మిషన్‌ను అప్డేట్ చేశారు. దీంతో తొలుత రేషన్ కార్డు నెంబర్ లేదా ఆధార్ నెంబర్‌ను నమోదు చేయడంతో ఆ కార్డుకు చరవాణి నెంబర్ లింకు అడుగుతుంది. చరవాణిని లింకు చేసిన తర్వాత వినియోదారుడి వేలు ముద్ర లేదా ఐరీష్ తీసుకుంటుంది. ఆ తర్వాత పథకం ఎంపిక చేసుకుని కార్డు దారుడికి ప్రభుత్వం మంజూరు చేసిన బియ్యంను తూకం మిషన్‌తో బ్లూటూత్ లింకు ద్వారా తూసం వేసి పంపిణీ చేయాల్సి ఉంది. ఇక్కడే వినియోగదారుడికి, రేషన్ డీలర్లకు పెద్ద సమస్య వచ్చి పడింది.

## సమస్య అంతా ఇక్కడే..

వినియోగదారుడు రేషన్‌బియ్యం తీసుకుకునేందుకు వచ్చిన సమయంలో మూడు నెలల కోటా జారీ చేస్తున్న సందర్భంగా మాసాన్ని ఎంపిక చేసుకుని సరుకులను అందించే అవకాశం ఉంది. ఇందులో ఉదాహారణకు నలుగురు సభ్యులతో కూడిన రేషన్ కార్డు వినియోగదారుడికి నెలకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే బియ్యం మొత్తం 24 కిలోలు వస్తాయి. సదరు 24 కిలోల బియ్యం పంపిణీ చేయాలంటే ఆ వినియోగదారుడికి కేంద్ర ప్రభుత్వం (పిహెచ్‌హెచ్) కార్డు దారులకు ఇచ్చే 20 కిలోల బియ్యం ఒకసారి తూకం వేసి కొట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 4 కిలోలను మరోసారి తూకం వేసి కొట్టాలి. అంటే జూన్ మాసంకు వచ్చే సరికి ఒక కార్డు దారుడికి రెండేసి సార్లు, ఇలా జూన్, జులై, ఆగస్టు మాసాలకు కలిపి ఆరు సార్లు బయో మెట్రిక్ తీసుకుని బియ్యం బ్లూటూత్ కాంటాతో తూకం చేసి ఇవ్వాల్సి ఉంది. ఒక్క కార్డు ఆరు సార్లు వెనువెంటనే కొట్టే అవకాశం లేకపోవడంతో వినియోగదారులకు తిప్పలు, డీలర్లకు ఆవస్థలు తప్పడం లేదునట్లు ఉంది. ఇలా ఒక్క రేషన్ షాపుకు సుమారుగా 500 రేషన్ కార్డులు ఉంటే సరాసరి పిహెచ్‌హెచ్ కార్డులు 300లు ఉంటాయి. ఇలా 300 కార్డు దారులకు పూర్తి స్థాయిలో మూడు మాసాలకు బియ్యం పంపిణీ చేయాలంటే 1800 సార్లు బమో మెట్రిక్ తీసుకోవాల్సి ఉంది. అంటే రేషన్ డీలర్లకు బియ్యం పంపిణీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయంతో నాలుగింతల పనిభారం పెరిగినట్లైంది.

## రేషన్ కార్డుల ప్రాధాన్యత..

రేషన్ కార్డు అనేది ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ సంక్షేమ పథకాలు పొందేందుకు రేషన్ కార్డు అడుగుతారు. ప్రస్తుతం తెలంగాణలో కొత్త రేషన్ కార్డులపైనే ప్రత్యేక చర్చ కొనసాగుతుంది. ప్రభుత్వం అందిస్తున్న ఆరు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ప్రజా పాలన పేరిట దరఖాస్తులు స్వీకరించారు. దానికి రేషన్ కార్డు, ఆధార్ కార్డులను మాత్రమే తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే లక్షల మంది కొత్త రేసన్ కార్డులు ఇవ్వాలని కోరుతున్నారు. ఏళ్ల తరబడి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇప్పుడు రేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలకు దరఖాస్తులు స్వీకరించాలని డిమాండ్ లేకపోలేదు. అయితే దేశంలో జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం సబ్సీడి దరఖాలకు ఆహార ధాన్యాలు కొనుగోలు చేయవచ్చు.

## రేషన్ కార్డులు మూడు రకాలు..

2013లో జాతీయ ఆమార భద్రతా చట్టం అమల్లోకి వచ్చింది. దేశంలోని ఆయా రాష్ట్రాలు అర్హత కలిగిన కుటుంబాలకు మూడు రకాల రేషన్ కార్డులను జారీ చేసింది.

### 1. అంత్యోదయ అన్న యోజన రేషన్ కార్డు..

అంత్యోదయ అన్న యోజన రేషన్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వాలు స్థిరమైన ఆదాయం లేని పేద కుటుంబాలకు జారీ చేస్తాయి. రిక్షా కార్మికులు, దినసరి కూలీలు వంటి వారి జాబితాలోకి వస్తారు. నిరుద్యోగులు, మహిళలు, వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు కూడా ఈ కార్డును జారీ చేస్తారు. ఈ కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నెలకు 35 కిలోల బియ్యం, కిలో పంచదారను అందిస్తారు.

### 2. ప్రయారిటీ హౌస్ హోల్డ్ రేషన్ (పిహెచ్‌హెచ్) కార్డు..

అంత్యోదయ అన్న యోజన కార్డు పరిధిలోకి రాని కుటుంబాలు ప్రియారిటీ హౌస్ హోల్డ్ పరిధిలోకి వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వాలు వారి ప్రత్యేక సమగ్ర మార్గదర్శకాల ప్రకారం టార్గెటెడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్(టిపిడిఎస్) కింద ప్రాధాన్యత కలిగిన కుటుంబాలకు ఇస్తారు. ఈ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి నెలకు 5 కిలోల చొప్పున ఆహార ధాన్యాలు(బియ్యం) ఇస్తారు. ట్రాన్స్ జెండర్లు, 40 శాతానికి పైగా వైకల్యం ఉన్న వారు, ట్రైబల్ కుటుంబాలు, సొంతిల్లు లేని కటుంబాలు ఈ కేటగిరీలోకి వస్తాయి.

3. నాన్-ప్రియారిటీ హౌస్ హోల్డ్ (ఎన్‌పిహెచ్‌హెచ్) కార్డులు..

ప్రభుత్వం నిర్దేశించిన ప్రియారిటీ హౌస్ హోల్డ్ అర్హత ప్రమాణాలకు అనుగుణంగా లేని కుటుంబాలకు మూడో ప్రాధాన్యత గల నాన్ ప్రియారిటీ హౌస్ హోల్డ్ కార్డులను జారీ చేస్తారు. ఇది కేవలం రాష్ట్రాలకు చెందిన కార్డుగా పనిగణలోకి తీసుకుంటూ మాత్ర రాష్ట్రంలోనే ఉపయోగించుకునేలా షరతులతో కూడిన కార్డు.



## నేడు ఇందిరమ్మ ఇళ్ల

# మంజూరు ఉత్తర్వులు అందజేత

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులను నేటి (సోమవారం) నుండి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జనగామ నియోజకవర్గంలోని సాయి రామ్ ఫంక్షన్ హాల్‌లో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మధ్యాహ్నం 3గంటలకు అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులను ఇవ్వనున్నారని తెలిపారు. అలాగే ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని పాలకుర్తి రోడ్డులో గల సిరిపురం గార్డెన్స్‌లో సాయంత్రం 4 గంటలకు స్థానిక ఎంఎల్ఏ కడియం శ్రీహరి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులను అందజేయనున్నారని వెల్లడించారు. అదే విధంగా పాలకుర్తి నియోజకవర్గంలోని దశరథ్ గార్డెన్స్‌లో మధ్యాహ్నం 3 గంటలకు అర్హులకు స్థానిక ఎంఎల్ఏ మామిడాల యశస్వినీ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులను అందించడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా రేపు ఉదయం జరిగే రాష్ట్ర అవతరణ కార్యక్రమం లో భాగంగా చీఫ్ గెస్ట్ ద్వారా 30మంది లబ్ధిదారులకు, అలాగే మధ్యాహ్నం ఎంపీ చేతులమీదుగా జనగామ సంబంధించిన వివిధ మండలాల నుండి ఎంపిక చేసిన 100 మంది లబ్ధిదారులకు,ఘనపూర్ మున్సిపాలిటీ రూరల్ కి సంబందించి 450మందికి స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా,పాలకుర్తి కి సంబందించి 150 మందికి స్థానిక శాసనసభ్యుల చేతుల మీదుగా లాంచనంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఇచ్చే కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు.

## ఉత్సవాలకు ముస్తాబైన

# జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. మూడురంగుల జెండాలతో కలెక్టరేట్ భవన్ని అలంకరించడంతో విద్యుత్ దీపాల కాంతులతో మెరుస్తుంది. రాష్ట్ర అవతరణ వేడుకలకు ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ పాల్గొననున్నారు. ఉదయం 9గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తారు. అదేవిధంగా పదొవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తారు.

## టీజీ ఎడ్‌సెట్-2025లో

# 83శాతం హాజరు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 1 ప్రభాతవార్త : 2025-26విద్యా సంవత్సరానికి బీఈడీ కోర్స్‌లో ప్రవేశాల కొరకు నిర్వహిస్తున్న టీజీ ఎడ్‌సెట్-2025 ఆన్లైన్ ప్రవేశ పరీక్ష జూన్ 1వ తేదిన తెలంగాణా ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి సెషన్ 1 కొరకు సెట్ "ఎ" ను, టీజీ ఎడ్‌సెట్-2025 చైర్మన్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి సెషన్ 2 కొరకు సెట్ "బి" ప్రవేశ పరీక్షా పరీక్ష పత్ర సెట్ మరియు "పాస్వర్డ్ ను రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, కన్వీనర్ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, ఉన్నత విద్య మండలి వైస్ చైర్మన్ లు ఆచార్య ఈ.పురుషోత్తం, ఆచార్య మొహమ్ముద్, సెక్రటరీ ఆచార్య శ్రీరామ్ వెంకటేష్, విద్యా విభాగ డీన్ ఆచార్య ఎం. రామనాథ కిషన్, యూనివర్సిటీ ఆచార్యులు కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, దూర విద్య కేంద్ర సంచాలకులు ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ ఎ. నరేందర్ సమక్షంలో విశ్వవిద్యాలయం లోని టీజీ ఎడ్‌సెట్-2025 కార్యాలయంలో జూన్ 1, ఉదయం 8గంటలకు విడుదల చేసారు, రెండు సెషన్‌లలో తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా 74 ఉదయం, 73మధ్యాహ్నం ఎంపిక చేసిన ప్రాంతీయ కేంద్రాల్లో 38758 అభ్యర్థులు ప్రవేశ పరీక్షకు నమోదు చేసుకోగా, 32106 మంది ప్రవేశ పరీక్ష కు హాజరుకాగా, 83శాతం హాజరు నమోదు అయ్యింది. మొత్తం మీద పరీక్ష ప్రశాంతంగా జరిగినట్టు కన్వీనర్ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ నగరంలోని మెక్షితా ఇన్స్టిట్యూట్, బొల్లికుంట వాగ్దేవి కాలేజీ, హన్మకొండలోని ఆయాన్ ఇన్స్టిట్యూట్, జయ కాలేజీ, సుమతిరెడ్డి కాలేజీ, వాగ్దేవి హనంకొండ, నోబెల్ ఇన్స్టిట్యూట్‌తో పాటు పలు పరీక్షా కేంద్రాలను స్టేట్ కౌన్సిల్ చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, వైస్ చైర్మన్‌లు ఆచార్య ఈ.పురుషోత్తం, ఆచార్య మొహమ్ముద్, సెక్రటరీ ఆచార్య శ్రీరామ్ వెంకటేష్‌తో కలిసి సందర్శించినట్టు ఆచార్య వెంకట్రామరెడ్డి వెల్లడించారు.

# దేశానికి వెలుగు అందిస్తున్న కార్మికుల పట్ల సింగరేణి నిరక్ష్యం

**-4న సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు టిబిజికెఎస్ దీక్ష**
**-యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త:



భూ గర్భంలోకి వెళ్లి దినదినం ప్రాణగండంతో రక్తాన్ని సైతం చెమటగా మార్చి ఈ దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యం అందించడంలో యాజమాన్యం నిరక్ష ్యం వహిస్తోందని టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. గోదావరిఖనిలోని టిబిజికెఎస్ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అనేక ఏళ్లుగా ఆసుపత్రులను నడిపిస్తున్న సింగరేణి యాజమాన్యం రోజురోజుకు మరింత మెరుగైన సేవలు అందించే బదులు నామ మాత్రంగానే సేవలు అందిస్తోందని, నిపుణ్కులైన వైద్యులను నియమించకుండా నిరక్ష ్యంగా వ్యవహరించడం శోచనీయమని అన్నారు. నిత్యం ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోతున్న వాటి నివారణకు చర్యలు తీసుకోకుండా నామమాత్రపు వైద్యం అందించి ప్రాణాల మీదకు వచ్చిన తర్వాత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కి పంపిస్తున్నారని, దీన్ని తీవ్రంగా ఖండిరచారు. సింగరేణి ఆసుపత్రులలో నిపుణ్కులైన వైద్యులు అందుబాటులో లేని కారణంగా కార్మికులు, వారి కుటుంబాలు ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతూ ఆర్థికంగా చితికిపోతున్నారని, సింగరేణిలో ప్రధానమైన రామగుండం ఆసుపత్రిలలో నిపుణ్కులైన వైద్యులు అందుబాటులో లేరంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని, వైద్యం కోసం వచ్చిన వారికి సరైన మందులు ఇవ్వడం లేదని, లోకల్ పర్చేస్‌లో తెప్పించడం లేదని అన్నారు. దీని ఫలితంగా కార్మికులు, వారి కుటుంబాలు తిరిగి తిరిగి వేసారి ప్రైవేట్‌గా మందులు కొనుక్కుంటున్నారని, అనేక సార్లు యాజమాన్యానికి విన్నవించినా పరిస్థితిలో మార్పు రాకపోవడం విచారకరమని అన్నారు. 30 వేల కోట్ల వార్షిక ఆదాయం కలిగిన సింగరేణి సంస్థ తన ఉద్యోగుల కోసం అన్ని సౌకర్యాలు కలిని ఆసుపత్రిని నిర్మించక పోవడం బాధాకరమని, ఈ విషయంలో యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న వైఖరిని నిరసిస్తూ ఈ నెల 4న కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు దీక్ష తలపెట్టామని తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నూనె కొమురయ్య, పర్లపల్లి రవి, వడ్డేపల్లి శంకర్, లావుడ్య వెంకటేష్, పింగిలి సంపత్ రెడ్డి, చెల్కలపల్లి శ్రీనివాస్, మాదం పెల్లి రాజేశం, కొండ్ర ఆంజనేయులు, పల్లె సురేందర్, మీసా రాజు, వాసర్ల జోసెఫ్, రవి, గడ్డి శ్రీనివాస్, అప్సర్ పాషా, రహమాన్, సాయి చరణ్, ప్రసాద్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పేకాట రాయుళ్ల అరెస్ట్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెటుపల్లి పట్టణ పరిధిలో ఆరపేట ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను ఆదివారం అరెస్ట్ చేసినట్లు ఎస్.ఐ కిరణ్ కుమార్ తెలిపారు. ఆరపేట ప్రాంతంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించి, వారి నుండి రూ.13,750/నగదు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

## కరెంట్ షాక్‌తో గేదె మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన గోల్కొండ సమ్మక్క అనే రైతు గేదె కరెంట్ షాక్ తో మృతి చెందింది. గేదె మృతి చెందడంతో సమ్మక్క తీవ్రంగా కలత చెందింది. ఆ గేదె ముర్రా జాతికి చెందిందని, 5 సంవత్సరాలన్నర వయస్సు కలిగి ఉందని, దాని మరణం వల్ల సమ్మక్కకు సుమారు 80,000 రూపాయల నష్టం వాటిల్లిందని వాపోయారు. ఈ సంఘటన సమ్మక్క కుటుంబానికి పెద్ద దెబ్బతగిల్లింది. తనను ఆదుకోవాలని బాధితురాలు సమ్మక్క అధికారులను, ప్రభుత్వాన్ని వేడుకుంటుంది.

# అభివృద్ధి దాత ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**ఎమ్మెల్యే విజ్జన్నను మంత్రిగా**
**చూడాలని ప్రజల ఆకాంక్ష**

ఓదెల-ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు ఘనంగా పాలాభిషేకం చేసినారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రజల మనిషి చింతకుంట విజయ రమణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా సాగర్ రెడ్డి మాట్లాడుతూ ఓదెల మండలం రూపు నారాయణపేట మానేరు నదిపై 80 కోట్ల రూపాయలతో హై లేవల్ వంతెన నిర్మాణం, ఓదెల మండల కేంద్రంలో 90 లక్షల రూపాయలతో మంచినీటి ట్యాంక్ నిర్మాణం, 13 కోట్ల రూపాయలతో ఓదెల గ్రామం నుండి పెగడపల్లి వరకు డబల్ రోడ్డు అలాగే ఓదెల గ్రామం నుండి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం వరకు సెంటర్ లైటింగ్ తో డబల రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్టు వారన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలో అత్యధిక మెజార్టీతో విజయ రమణా రావును ఓదెల మండల ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు అదే స్ఫూర్తి , అదే సంక ల్పంతో ప్రజాసేవకే అంకితమై ఓదెల మండలానికి మరెన్నో అభివృద్ధి పనులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితులైన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుని మంత్రివర్గంలో స్థానం కల్పించాలని నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష నెరవేరాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్లు ఆకుల మహేందర్ పడాల రాజు, మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి బోడకుంట శంకర్ చొప్పరి రాజయ్య మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు సిరి శెట్టి రాహుల్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పశ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ బైరి రవి వంగ రాయమల్లు నిరంజన్ రెడ్డి నాగపురి రవి రెడ్డి రజినీకాంత్ వంగ శ్రీనివాస్ గోపతి సదానందం గడిగోప్పుల సంతోష్ మినుగు సంతోష్ మార్క సతీష్ రాచర్ల రాకేష్ రాచర్ల రమేష్ కొండ్ర లక్ష ్మణ్ రాచర్ల ఓదెలు మాట్ల కుమారస్వామి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సైక్లింగ్ అవగాహన ర్యాలీ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



సైక్లింగ్ చేయడం వలన ఆరోగ్యంగా ఉంటామని, రోగ నిరోధక శక్తి సైతం పెరుగు తుందని కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్, రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ అల్ఫోర్స్ డా.వి. నరేందర్‌రెడ్డి అన్నారు..ఆదివారం నగరంలోని వావిలాలపల్లిలో జిల్లా సైకిల్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎన్నో చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఎంతో మందికి ఉచితంగా సైక్లింగ్లో శిక్షణ ఇవ్వడం జరిగిందని, శిక్షణ పొందినటువంటి క్రీడాకారులు వివిధ స్థాయిలలో నిర్వహింపబడే కొన్ని పోటీలకు సైతం ఎంపికై బహుమతులు గెలుచుకున్నారని చెప్పారు. నేటి కాలంలో కాలుష్య పొరలో కొట్టుమిట్టాడుతున్న వారికి ఉపశమనం పొందడానికై , వనరుల సంరక్షణకై సైకిల్ చేయాల్సినటువంటి బాధ్యత ఎంతగానో ఉందని గుర్తుచేశారు. ఈనెల మూడో తేదీన ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పరిష్కరించుకొని స్థానిక తెలంగాణ చౌక్ నుండి ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల వరకు సైక్లింగ్ అవగాహన ర్యాలీని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డు సైక్లింగ్ బి హెల్తీ అని అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఔత్సాహికులు, క్రీడాభిమానులు ఉదయం 6 గంటల వరకు గీత భవన్ చౌరస్తా వద్దకు వారి వారి సైకిళ్లతో రావాలని కోరారు. వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని వారు పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 9398230614,9949700037 సంప్రదించాలని తెలిపారు.

## కొండాపూర్ లో కిడ్నాప్ కలకలం..?

ఎండపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని కొండాపూర్ గ్రామంలో శనివారం అర్ధరాత్రి పిల్లల కిడ్నాప్ కలకలం రేపింది. గ్రామానికి చెందిన దంపతులు మనస్పర్థలతో దూరంగా ఉండడం తో పిల్లలు గ్రామంలో తండ్రి వద్దనే ఉంటున్నారు. ఇదే క్రమంలో తన భర్త విహార యాత్ర లో ఉండగా విషయం తెలుసుకున్న తల్లి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులతో కొండాపూర్ గ్రామానికి వచ్చి నిద్ర లో ఉన్న పిల్లలను తీసుకు వెళ్ళే క్రమంలో వారి మామ అప్రమత్తమై పోలీసులకి సమాచారం అందించటంతో హుటాహుటిన పోలీసులు పిల్లలను అగంతకుల నుండి రక్షి ంచి తల్లి నీ అదుపులోకి తీసుకుని అగంతకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. కాగా గ్రామంలో అర్ధరాత్రి వేల పిల్లల కిడ్నాప్ వార్త తెలియడంతో హైడ్రామా నెలకొంది.

### తాడిచెట్టు పైనుంచి పడి గీతా కార్మికుడికి గాయాలు

*రేగొండ, మార్చి 5 ప్రభాతవార్త :*

తాడిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలైన సంఘటన బుధవారం మండల కేంద్రంలో జరిగింది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన గండి సదయ్య గౌడ్ వృత్తిరీత్యా కళ్ళు గీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశత్తు మోకు జారి కిందపడ్డాడు. ఈ సంఘటనలో సదయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. చుట్టుపక్కల వారు గమనించి బాధితున్ని 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు.

## సూపర్డెంట్ కు సమ్మె నోటీసులు ఇచ్చిన కాంటాక్ట్ కార్మికులు

భూపాలపల్లి రూరల్, మార్చి 5, ప్రభాతవార్త:

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న అవుట్ సోర్సి ంగ్ సిబ్బంది ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ నవీన్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్క్ ఏజెన్సీ కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నాం మా డిమాండ్ ఈఎఫ్ ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఈనెల 08.03.2025 నాడు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరుగుతుంది ఈ నిరసన కార్యక్రమానికి అనుమతించగలరని సమ్మె నోటీసులు సూపర్డెంట్ ఇచ్చిన కాంటాక్ట్ కార్మికులు ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు..



# ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వ దాడులు తక్షణమే ఆపాలి

**-గుఱం విజయ్‌కుమార్**

*నర్సంపేట, జూన్ 1, ప్రభాతవార్త*

దేశంలో ఉన్న అటవి ఖనిజ సంపదలను బడా కార్పొరేటర్లకు కట్టబెట్టాలనే లక్ష్యంతో మావోయిస్టు పార్టీని అంతమొందించాలనే పేరుతో దేశంలోని ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వ దాడులను తక్షణమే నిలిపివేయాలని మావోయిస్టులపై జరుగుతున్న హత్యాఖాండలపై సుప్రీం కోర్టు జడ్జిచే విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐఎంఎల్ కేంద్ర కమిటి నాయకులు గుఱం విజయ్‌కుమార్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో బుర్ర ఆనంద్, మొగిళి ప్రతాప్‌రెడ్డిల అధ్యక్షతన తెలంగాణ రైతు కూలి సంఘం, అఖిల భారత రైతు కూలి సంఘాల ఆధ్వర్యంలో ఆపరేషన్ కగర్‌ను నిరసిస్తూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాడు బ్రిటిష్ తెల్లదొరలు, అటవి ఖనిజ సంపదలను దోచుకొని వెళుతుంటూ ఆదివాసీలు, గిరిజనులు ఎదురుతిరిగారన్నారు. నాటి బ్రిటిష్ దాష్టికాన్ని కొమురం బీం, బిర్సాముండ, రాజ్‌గురు, అల్లూరి, సుఖదేవ్‌లు ఎదిరించారన్నారు. ఆనాటి నాయకులు తుపాకి గుళ్లను ఎదురించి తమ అవరత్వాన్ని చాటుకున్నారని వారి పోరాటమే నేటి ఆదివాసి గిరిజనుల్లో చైతన్యం నింపిందన్నారు. దేశంలో జరుగుతున్న దోపిడి పీడనలను తుదముట్టించనిదే బానిసన సంకెళ్ల తెంచలేమని ఉప్పు పిడికిళ్ల బిగించి అక్రమ



నిర్బంధాలను అక్రమ కేసులను ఎదురించాలన్నారు. బడాబూర్జువ భూస్వామ్య నిరంకుష పాలకులు, కార్పొరేటర్లకు ఈ దేశాన్ని తాకట్టు పెట్టాలని చూస్తున్న పాలకుల విషపూరితమైన కుట్రను ప్రతి ఒక్కరు ఎదురించాలన్నారు. దేశంలోని ఆదివాసీలు, గిరిజనులపైన ఇతర నిరుపేదలపైన ముఖ్యంగా మధ్య భారతదేశంలో మోడి, షాల ప్రభుత్వం మారణకాండను కొనసాగిస్తుందన్నారు. ఆదివాసీలను అడవులను కాలిచేయించేందుకు అక్కడ జీవిస్తున్న ఆదివాసీ గిరిజన గ్రామాలను తగులబెడుతున్నారన్నారు. ఆదివాసీలను బేస్‌క్యాంపులలో బందీలుగా నిర్బంధించి సాల్వాజుడుం, ఆపరేషన్ ఖగర్ పేరుతో ఆదివాసీ జాతిని అంతమొందించేందుకు బిజెపి పార్టీకి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయన్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఆదివాసీలను ఎన్‌కౌంటర్ల పేరిట హతమారుస్తున్నారని అన్నారు. మే 21న బూటకపు ఎన్‌కౌంటర్లు మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంబాల కేశవరావు మరో 26మందిని పట్టుకొని చిత్ర హింసలకు గురి చేసి కౄరమైన హత్యాఖాండకు పాల్పడి చివరికి వారి భౌతిక కాయాలను బంధు మిత్రులకు అప్పచెప్పకుండా బూడిద చేశారన్నారు. ఇలాంటి దారుణ సంఘటనలకు పాల్పడుతున్న నరమేదాన్ని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మేదావులు, ఉద్యమకారులు ఆలోచన పరులు ఖండించాలన్నారు. అలాగే ఈ హత్యాఖాండలపై ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకొని మానవ హక్కుల ఉల్లంఘటన క్రింద, పౌరహక్కుల ఖనన క్రింద ప్రత్యేక విచారణ చేపట్టి ప్రధాని మోడి, హోమ్‌మంత్రి హమిద్‌షాలను దోషులుగా విచారించి శాంతిని నెలకొల్పే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వేల సంవత్సరాలుగా అక్కడే పుట్టి అక్కడే జీవనం సాగిస్తున్న ఆదివాసీలను హత్య చేయడాన్ని సుప్రీం కోర్టు సుమోటో కేసుగా చేపట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విచారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు చిన్నచంద్రన్న, ప్రజాకవి గొట్టెముక్కల యోచన, డిటిఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఎండి. మహబూబ్‌అలీ, ఏఐఎఫ్‌టియు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం, వెల్దూరు సదానందం, జనగాం కుమారస్వామి, మద్దెల సరళ, ఈర్ల పైడి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిటిజన్ క్లబ్ నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణోదయ కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.

## ఫ్రూట్ మార్ట్‌ను ప్రారంభించిన టిపిసిసి సభ్యులు

*నర్సంపేట, జూన్ 1, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణంలోని నెహ్రూ పార్క్ దగ్గర మోటం రవికుమార్ ఫ్రూట్ మార్ట్‌ను టిపిసిసి సభ్యులు పెండం రామానంద్ ఆదివారం ప్రారంభించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ వార్డ్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, పట్టణ కార్యదర్శి నాడెం నాగేష్, ఐదో వార్డ్, ప్రధాన కార్యదర్శి ఈదుల శ్రీను, మోటం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య

*నల్లబెల్లి, జూన్ 1, ప్రభాతవార్త*

అనారోగ్య సమస్యలను భరించలేక మనస్తాపం చెంది ఓ వృద్ధురాలు వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రుద్రగూడెం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసుల కథనం ప్రకారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన దేవులపల్లి మల్లమ్మ(60) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ఆరోగ్య సమస్యల రీత్యా ఓ పెద్ద ఆస్పత్రిలో చికిత్స చేయించుకోగా అక్కడి వైద్యులు కడుపులో గడ్డలు ఉన్నవి అని తెలిపారు. దీంతో మనస్తాపానికి గురై కడుపునొప్పి భరించలేక ఇంట్లో నుండి బయటకు వెళ్లిన ఈ వృద్ధురాలు సమీప వ్యవసాయ బావిలో దూకి ఆత్యహత్య చేసుకుంది. ఇంట్లో నుండి బయటకు వెళ్లిన వృద్ధురాలు ఎంతకి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులతో పాటు గ్రామంలో వాకప్ చేసి వెతికారు. సమీప వ్యవసాయ బావిలో మల్లమ్మ మృతదేహం తేలు కనిపించడంతో కుటుంబ సభ్యులు లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేయగా మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి.గోవర్ధన్ పేర్కొన్నారు.

## తొమ్మిది గేదెల అపహరణ

*నర్సంపేట, జూన్ 1, ప్రభాతార్త*

మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో తొమ్మిది గేదెలతో పాటు ఒక దూడెను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. మహేశ్వరం గ్రామానికి చెందిన మోతె తిరుపతిరెడ్డి గుంటూరుపల్లిలో షెడ్డు వేసి గేదెలను సాకుతున్నాడు. శనివారం అర్ధరాత్రి దొంగలు ఇట్టి దేదెలను అపహరించుకుపోయారు. వీటి ధర రూ.4లక్షలు ఉంటుందని బాధితుడు తెలిపారు. ఇదిలా ఉండగా స్థానిక ఏసిపి రవీందర్‌రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. నర్సంపేట పరిసర ప్రాంతాలలో ఎవరైనా గేదెలతో అనుమానస్పదంగా కనిపిస్తే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## పల్లె ప్రకృతివనం చెట్లను నరికిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలి

*నెక్కొండ, జూన్ 1, ప్రభాతవార్త*



పల్లె ప్రకృతివనంలో చెట్లను నరికిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని అలంకానిపేట గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మండలంలోని అలంకానిపేట పల్లె ప్రకృతి వనంలో అక్రమంగా చెట్లను నరికివేసి ఇట్టి భూమి ప్రభుత్వ గత ప్రభుత్వంలో కలెక్టర్ ఆదేశానుసారం అప్పుడున్న ఆర్డీవో, ఎంఆర్వో ఆదేశానుసారం సంబంధిత ప్రభుత్వ సర్వేయర్‌తో పూర్తి సర్వేలు నిర్వహించి తర్వాతనే ఈ భూమిలో పల్లె ప్రకృతి వనం అందులో రైతు వేదిక నిర్మించడం జరిగిందని, అయినప్పటికి పక్కనే ఉన్న పూజారి యాకయ్య రాజబోయిన వెంకన్నల పొలంలో ఇంకా అరెకరం ప్రభుత్వ భూమి ఉన్నది అది మాకు అవసరం లేదని కూడా వదిలివేశారని, ఇప్పటికే పల్లె ప్రకృతి వనం నిర్మించి నాలుగు సంవత్సరాలు పూర్తయినది ఇప్పుడు సర్పంచ్ అనే వారు ఎవరు లేరని అహంకారంతో ఇక మా ఇష్టం అన్నట్లుగా ఆ ప్రక్కనే ఉన్న రైతులు పూజారి యాకయ్య, రాబోయిన వెంకన్న అక్రమంగా దాదాపు 50 చెట్ల వరకు నరికారని సంబంధిత అధికారులకు విషయం తెలియజేసినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన వెంటనే ప్రభుత్వం స్పందించి పల్లె ప్రకృతి వనాన్ని సంరక్షించాలని వారు కోరారు.

## మృతుడి కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

*దుగ్గొండి, జూన్1, ప్రభాతవార్త*

ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురుచూడకుండా స్నేహితులు ఏకమై చేయి చేయి కలిపి మండలంలోని మదిరె మండపల్లి గ్రామానికి చెందిన బూరుగుల యువరాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. పదో తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు రూ.51వేల రూపాయలు వసూలు చేసి ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మృతుడి కూతురుకి అందజేశారు. అనంతరం మనోధైర్యం కల్పించారు. అండగా ఉంటామన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*దుగ్గొండి, జూన్ 1, ప్రభాతవార్త*




మండలంలోని గిర్నిబావి చైతన్య హైస్కూల్‌లో ఆదివారం 1993-94లో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బైరెడ్డి రాంరెడ్డిని ఉపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, శ్రీనివాస్, కొమురయ్య, వీరేందర్, జీవన్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, రమేష్‌కుమార్, సలీమ్, రాయబోస్, సుధాకర్‌లను బోకేలు, శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. విద్యార్థులు వివిధ స్థాయిల్లో స్థిరపడ్డారు. గతంలో జరిగిన వాటిని ఒక్కసారి నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూస సంపత్‌కుమార్, పల్లాటి కేశవరెడ్డి, గొట్టెముక్కల రమేష్, కన్నెబోయిన కుమారస్వామి, కల్వ శ్రీనివాస్‌రెడ్డి, కేశవరెడ్డి, యుగేందర్, అబ్జల్ పాషా, మలహాల్‌రావు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*దుగ్గొండి, జూన్ 1, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు బైగాని వీరస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకొని మృతుడి కుమారుడు బైగాని రఘుకు రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కూస రమేష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కామిశెట్టి ప్రశాంత్, నాయకులు ఆరెల్లి నాగరాజు, గుండెకారి రవికుమార్, తొగరు వెంకటేశ్వర్లు, ఎండి. అక్బర్‌పాష, మండల యూత్ నాయకులు, కక్కెర్ల సుమన్, సాంబరాజు, బిక్షపతి, యాదగిరి మధు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడిగా ముప్పిడోజు బ్రహ్మచారి

*గణపురం జూన్ 1 ప్రభాతవార్త*

గణపురం మండలం స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడిగా ముప్పిడోజు బ్రహ్మచారిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు రామగిరి సదానందం చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల శంకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించుకున్న అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో మండల ప్రధాన కార్యదర్శిగా ముప్పిడోజు రాజు, కోశాధికారిగా కొండపర్తి ప్రమోద్ చారి, ఉపాధ్యక్షుడిగా గుగ్గిళ్ళ మధుకర్, సహాయ కార్యదర్శిగా ప్రణీత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం వెంకటాపురం మండల అధ్యక్షుడు కందుకూరి రమేష్ చారి, కొండపర్తి నారాయణమూర్తి, తంగళ్ళపల్లి చక్రధర్ చారి, బోనాల అశోక్, సురేష్ , రాజు,నరసింహమూర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణలో మున్నూరుకాపులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు పుప్పాల దీపక్**

*గణపురం జూన్ 1 ప్రభాత వార్త:*

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో జరిపే మంత్రి వర్గ విస్తరణలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరుకాపు ప్రజా ప్రతినిధులకు అవకాశం కల్పించాలని గణపురం మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్ అన్నారు .మొదటి సారిగా మున్నూరుకాపులకు చోటు లేని మంత్రి వర్గం ఏర్పడిందని , ఇప్పుడు జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో మున్నూరుకాపులకు అవకాశం ఇవ్వాలని కోరారు ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జంగిలి శ్రీనివాస్ పటేల్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి గండు రమేష్ పటేల్, గణపురం టౌన్ ప్రెసిడెంట్ బోట్ల శ్రీనివాస్ పటేల్, సిరంగి రాజేశ్వరరావు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# కళలను కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యత

### తెలంగాణ సంస్కార భారతి సంఘటనా మంత్రి నిరంజన్ వెల్లడి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** భారత దేశం కళలకు పుట్టినిల్లని,అటువంటి కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదని సంస్కార భారతి తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి జే పీ నిరంజన్ అన్నారు. ఆదివారం జగిత్యాల లో సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా నిరంజన్ పాల్గొని మాట్లాడుతూ దేశంలోని ప్రాచీన కళలను ప్రజలకు పరిచయం చేసి చైతన్యవర్చాలన్నారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అనుబంధ సంస్థలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలనే సంకల్పంతో కళలకు కానాచివైన మన భారత దేశంలో కవులు, గాయకులు, రచయితలు, దేశంలో వైవిధ్య భరితమైనటు వంటి భరత నాట్యం, కూచిపూడి, కథాకలి ఇంకా ఎన్నో రకాలైన కళలను ప్రజలకు పరిచయం చేసేందుకు సాంస్కృతిక విభాగమైన సంస్కార భారతి ద్వారా, కార్యవిస్తరణలో భాగంగా జగిత్యాల జిల్లా బాధ్యులను నియ మించడం జరిగిందని నిరంజన్ తెలిపారు. సంస్కార భారతి నిర్వహించే పలుకార్యక్రమాల గురించి నిరంజన్ మార్గదర్శనం చేశారు. అనంతరం సభ్యత్వ నమోదు చేశారు. జిల్లా అధ్యక్షులుగా నట సామ్రాట్ అవార్డు గ్రహీత బొమ్మిడి నరేష్, ప్రధాన కార్యదర్శిగా భీమయ్య, సహాయకార్యదర్శి, వేముల చంద్ర శేఖర్, ఎ, భీమయ్య, ఉపాధ్యక్షులు కట్ల విజయ్, గందా దర్, సుచరిత, నీలం దశరథ రెడ్డి గురుస్వామి, శ్రీరాములు గౌడ్,మనోజ్, రేఖ, ప్రచారప్రముఖ్ వెంకట సాయి, రాజేంద్రప్రసాద్,. అనిత, రాజన్న,లక్ష్మీ నారాయణ, ఇప్ప జగన్, నరేందర్, అశోక్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## తల్లిదండ్రుల దినోత్సవం సందర్భంగా తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకుంటున్న పిల్లలు



**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:** తల్లిదండ్రుల దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణం పురాణ పేటకు చెందిన పేపర్ ఏజెంట్ జూపాక గంగా రాం -జయ దంపతులు. ఇద్దరు కుమా రులు రాజ శేఖర్ బీఈడీ చదువగా, సూర్యతేజ పాలి టెక్నిక్ చదువుతు న్నాడు. తల్లి దండ్రులు త్యాగాలకు ప్రతిరూపం అంటారు ఆదర్శ వంతులు తమ జీవితం పిల్లల కోసం అన్నట్లు బ్రతు కుతుంటారు ఎన్ని కష్టాలు ఎదురైనా పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిది ద్దాందుకు రెయిన్బోలు కష్టపడుతుంటారు వారి బాధలు సంతనానికి కనిపించకుండా వారిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుంటారు ఈ కోవాకు చెందినవారు ఈ దంపతులు. కొడుకులు ఇద్దరు కలిసి తల్లిదండ్రుల పాదాలకు నమస్కరించి సాల్వాతో సత్కరించి కేక్ కట్ చేయించి స్వీటు తినిపించి వారి దీవెనలు పొందారు. జూపాక గంగారం జగిత్యాల పట్టణంలో 30 సంవత్సరాల నుంచి పేపర్ ఏజెంట్గా సేవలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సూరజ్ శివశంకర్ సామాజిక సేవకులు అజయ్ నవ్య చైత్ర శ్రీ ధనుశ్రీ శ్రీ వైభవ్ పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



ఆదివారం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయ ములో ప్రత్యేక పల్లకి సేవ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగ వానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు ఆదివారం సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మా సుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. సూర్యదేవుని వారమంతట్లో మొదటి రోజు అయిన ఆదివారం ఆరాధిస్తారుయింతంటి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో ఫౌండర్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వొడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్య దర్శి వడ్లగట్ట శంకర్, ధర్మకర్తల భారతల సాగర్, మల్లారెడ్డి, పు రెల్లి రాజన్న, శ్రవణ్, ప్రవీణ్, అర్చకులు చిలక ముక్కు నాగరాజు పాల్గొన్నారు

## చరిత్ర తెలుసుకొని పెట్టుబడులు పెట్టాలి

### -ఆదూరి ప్లాట్లు కొంటే అధిక లాభాలు




**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ఆ దూరి ఇన్ఫ్రా లో ప్లాట్లు కొను గోలు చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆ దూరి ఇన్ ఫ్రా ప్రతినిధి నల్ల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారుఆ దూరి ఇన్ ఫ్ర కంపెనీ ఆధ్వర్యంలో అవగా హనా సదస్సు నిర్వహిం చారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హైదరాబాద్ లో ఏ ప్రాంతం లో





పెట్టుబడికి అనుకూలం ఎక్కడ పీట్టుబడి పెడితే లాభాలు వస్తాయి, అనే విషయం తెలుసుకొని ప్లాట్లు కొనుగోలు చేయాలని పేర్కొన్నారు.స్థలం కొనే ముందు చూసుకోవలసిన జాగ్రత్తలు కంపెనీ యొక్క చరిత్ర ఇవన్నీ తెలుసుకొని పెట్టుబడి పెట్టాలి అని కంపెనీ ప్రతినిధి పేర్కొన్నారు. హైదరాబాదులో లోని షాద్నగర్ బెంగళూర్ హైవే రూట్ ఏరియాలో నూతనంగా కొన్ని వందల ఎకరాలలో ఆదూరి ఇన్ ఫ్రా సంస్థను ఏర్పాటు చేశారని, ప్లాట్ కొనుగోలు చేస్తే 10 సంవత్సరాలు ఆధురి నిర్వహణలదే బాధ్యత అని, రిసార్ట్ లో మెంబర్షిప్ కూడా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ప్లాట్ లలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్ని నీ బంధాలకు అనుగుణంగా, హైడ్రా అనుమతులతో ప్లాట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 400 మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కోటగిరి శ్రీకాంత్, వెంకట్రావు, పనిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు సరికాదు

*దంతాలపల్లి మే 17 (ప్రభాతవార్త*

మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను కించపరిచేలా టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు సరికాదని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చిల్ల నిరంజన్ ముదిరాజ్ అన్నారు మండల కేంద్రంలో విలేకరుల సమస్యలు ఎలా మాట్లాడుతూ రెడ్డివా .... ముదిరాజ్ వా? చెప్పాలి అని రాజేందర్ ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. కులాంతర వివాహాలను రాజ్యాంగం చట్టబద్ధం చేసిన విషయాన్ని తెలుసుకోవాలని హితావు పలికారు. కులం పేరుతో వ్యాఖ్యలు చేస్తే గుణపాఠం తప్పదన్నారు




## ఎల్ఐసి ఏవోను సన్మానించిన జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అర్టికల్చర్

**జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబపేట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధానంలో ఎల్ఐసి ఏవో కేరేతి వెంకటరమణ ప్రసాద్ పదవీ విరమణ చేసిన సందర్భంగా ఆయనను నిజాంబాద్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టి కల్చర్ బండారి శ్రీనివాస్ శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసాద్ లాంటి అధి కారులు ఎల్ఐసి లో ఉండడం ఆ సంస్థకు గర్వకారణం అన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విత్తనాల అభి వృద్ధి సంస్థ యజమాని సత్యనారాయణ, ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బలరామకృష్ణ,ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ రావు, గుడి కందుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆర్టి ఫామ్ హౌస్ ను ప్రారంభించిన శాసనసభ్యులు సంజయ్ కుమార్

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**





జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గుట్టలపల్లి రోడ్డులో జగిత్యాల పట్టణ నాయకులు రావర్ల విజయ శ్రీ ఆర్టి ఫామ్ హౌస్ ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో నాయకులు అంకం సతీష్ కోరే గంగమల్లు అల్లే గంగసాగర్ గోడిసెల గంగాధర్ బోయినపల్లి ప్రశాంత్ రావు కత్రోజ్ గిరి శంకర్ములాసపు మహేష్ రంగు మహేష్ గంగారం రమేష్ తిరుపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా వాణి రద్దు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల కలెక్టరేట్లో సోమవారం నాడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ఆవిర్భావ అవతరణ దినోత్సవ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించుటకు ప్రభుత్వ ఆదేశంలో ఉన్నందున్నప్రజావాణి రద్దు చేస్తు న్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవాలి

**చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి**

**ఏఐసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి గౌడ్**

**ఘనంగా గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

గౌడ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి పుట్టిన ఊరికి కన్న తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చి నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని ఏఐసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి గౌడ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆదివారం హన్మకొండ హంటర్ రోడ్ లోని గౌడ హాస్టల్ భవనం లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోపా హన్మకొండ, వరంగల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కార్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గోపా హన్మకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షుడు డా. చిర్ర రాజు గౌడ్ డా. లక్ష్మి మ్నారాయణ గౌడ్ లు సభ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కత్తి వెంకటస్వామి గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో గౌడ విద్యార్థులు ఎంతో మంది కష్టపడి చదువుల్లో రాణిస్తున్నారని, వారిని మరింత ఉత్తేజ పరుస్తూ విద్యార్థులను ప్రయోజకులుగా, సమాజ సేవకులుగా రాబోయే బావి భారతానికి నిర్దేశకులుగా తీర్చిదిద్దాలనే గొప్ప సంకల్పంతో గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (గోపా) ఆధ్వర్యంలో ఇలాంటి మహోన్నతమైన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా విద్యార్థినీ, విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని, సెల్ ఫోన్లు, మత్తు పానీయాలకు బానిసలై విద్యార్థుల భావి భారత జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కన్న కలలను వమ్ము చేయకుండా కష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలపై ఎంతో నమ్మకంతో కడు పేదరికంలో ఉన్నప్పటికీ వ్యయ ప్రయాసలకు ఓర్చుకుని కష్టపడి చదివిస్తే స్నేహం ముసుగులో కొందరు విద్యార్థులు చెడిపోతూ చదువులను సర్వనాశనం చేసుకుంటున్నారని ఆందోళన చెందారు. గౌడ విద్యార్థులు ఐఐటీ, మెడిసిన్ ఐఏఎస్, ఐపీఎస్ లాంటి చదువులపై గురిపెట్టి ఆ లక్ష్యాన్ని చేదించే దిశగా కష్టపడి చదవాలన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో రాణించిన గౌడ జాతి ఆణిముత్యాలైన 90 మంది విద్యార్థినీ, విద్యార్థులకు నగదు పారితోషకం, షీల్డ్ తో పాటు శాలువాలు కప్పి, మెమొంటోలు ఇచ్చి ముఖ్య అధితులచే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గోపా మాజీ అధ్యక్షులు డా. బి. విజయ్ భాస్కర్ గోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి శ్రీనివాస్ గౌడ్, గౌడ ప్రతిభ పురస్కార్ కార్యక్రమ కన్వీనర్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, గోపా వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, బూర విద్యాసాగర్ గౌడ్, తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్, ఏసీపీ నాగయ్య గౌడ్, మార్క విజయ్ గౌడ్, పొగాకు అశోక్ గౌడ్, తాళ్లపెల్లి సురేష్ గౌడ్, డా. బొమ్మెర కుమారస్వామి గౌడ్, బత్తిని రమేష్ గౌడ్, అంబాల సూర్యనారాయణ గౌడ్, గట్టు సత్య నారాయణ గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, వల్లల జగన్ గౌడ్, పెరుమాండ్ల అనిల్ గౌడ్, పోశాల




## కాన్సిరాం రాజ్యంలోనే తెలంగాణ పునర్నిర్మాణం సాధ్యం

**ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి..*

మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకురి రాజు విలేకరుల సమావేశంలో మాట్లాడారు వారు మాట్లాడుతూ.. పోరాటాలు చేసి సాధించుకున్నా తెలంగాణ లో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు సమాన వాటా దక్కలేదని మండల కేంద్రంలో అన్నారు సబ్బండ వర్గాల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో అగ్రవర్ణ పాలకులు ప్రభుత్వ విద్యా వ్యవస్థను వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేశారు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించలేకపోయారు అణగారిన వర్గాలకు భూ పంపిణీ చేయలేదు కనీసం నిరుపేదలకు నివసించడానికి రెండు గదుల ఇల్లు కూడా నిర్మించ లేకపోయారు సమస్త రంగాలలో పీడిత వర్గాలకు అన్యాయం చేశారు అగ్రవర్ణ పాలకులు భౌగోళిక తెలంగాణ ఏర్పడిన కానీ బహుజన ప్రజల



తెలంగాణగా మారలేదన్నారు తెలంగాణలో దశాబ్ద కాలం పైగా బలహీన వర్గాలకు రాజ్యాంగ చైతన్యం కల్పిస్తూ కాన్షీరామ్ రాజకీయ పోరాట స్ఫూర్తిని బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల హృదయాలలో నింపుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ఒక లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ అధినాయకులు డాక్టర్ విశారదన్ మహారాజ్ నాయకత్వంలో రానున్న రోజుల్లో ఏర్పడబోయే కాన్షిరాం రాజ్యంలోనే తెలంగాణ పునర్నిర్మాణం సాధ్యమవుతుందన్నారు సబ్బండ వర్గాలు మేల్కొని మన సకల సమస్యల విముక్తికి మార్గం చూపించే మార్గదాత డాక్టర్ విశారదన్ మహారాజ్ నాయకత్వంలో కలిసి నడుద్దాం మన స్వరాజ్యాన్ని నిర్మించుకుందాం తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల కలలను సాకారం చేసుకుందాం అని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

*వరంగల్ కలెక్టరేట్ జూన్ 1 ప్రభాతవార్త:*

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పకడ్బందీగా నిర్వహించుటకు ఏర్పాట్లు సిద్ధం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం ఖిలా వరంగల్లోని ఖుష్ మహల్ మైదానంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిప్యూటీ సిటీ పోలీస్ కమిషనర్ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలసి పరిశీలించారు. సభా వేదిక వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై చేసే ఏర్పాట్లను పరిశీలించి, సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ పతాకం ఎగురవేయడానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, గృహ నిర్మాణాల శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ నాగేశ్వరరావు, మున్సిపల్ ఎంహెచ్ఓ రాజేష్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.





## కూచిపూడి లో రాష్ట్రస్థాయిలో ఆదిత్రి ప్రతిభ

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిలకలూరిపేట కళా నీలయము వారి 40 వ అంతర్జాతీయ నృత్యకళ పోటీలలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో



నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీలలో హనుమకొండకు చెందిన ఏమండ్ల రాజనర్సింహారెడ్డి రమ దంపతుల కూతురు ఏమండ్ల ఆదిత్రి రెడ్డి 9 సంవత్సరాల కేటగిరిలో కూచిపూడి చంద్ర కాటగిరి లో స్పెషల్ జ్యూరీ అవార్డ్ విజేత గా నిలిచారు. కలా నిలయం వారు ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే ఈ సంవత్సరం పోటీలలో 1000 మందికి పైగా కళాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో ఆదిత్రి తన సత్తా చాటారు. .వివిధ కాటగిరి లో ఈ నృత్యాలు ఉంటాయి. కూచిపూడి, భరతనాట్యం ,జనపథం మరియు సినీ పాటల నృత్యాలు లలో కూచిపూడ్ విభాగం నృత్యం లో.5నుండి 14 సంవత్సరాల కేటగిరిలో స్పెషల్ జ్యూరీ అవార్డు గెలుచుకుని జడ్జి చేతుల మీదుగా ప్రత్యేయక గుర్తింపు అవార్డ్ గ్రహీత గా నిలిచారు.ఆదిత్రి రెడ్డి తల్లిదండ్రుల స్వగ్రామం చిలుపూరు మండలం వెంకటాద్రి పేట కు చెందిన ఏమండ్ల రాజనరసింహా రెడ్డి ( బిజినెస్ మ్యాన్), తల్లి రమ (ప్రభుత్వ ఉద్యోగి) ఆధిత్రి రెడ్డి ప్రస్తుతము కరీంనగర్ లోనీ పారమిత హెరిటేజ్ స్కూల్ లో 5 వ తరగతి చదువు కుంటుంది.ఆదిత్రి భుజంగ రావు మాస్టర్ దగ్గర కూచిపూడి లో శిక్షణ తీసుకుంటుంది.

## డబ్ల్యూ హెచ్ ఆర్ ఏవర్కింగ్ చైర్మన్గా సిద్దు

*భీమదేవరపల్లి జూన్ 1:*



డబ్ల్యూహెచ్ఆర్ఏ తెలంగాణ రాష్ట్ర కమిటీ లోవర్కింగ్ చైర్మన్గా అప్పని సిద్దు నియామకమయ్యారు. వరల్డ్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ చైర్మన్ ఎండి సుబ్బారెడ్డి భీమదేవరపల్లి మండల వాసి అయిన అప్పని సిద్ధు ను నియమించినట్టు ప్రకటన విడుదల చేశారు. సిద్దూ నియామకాన్ని పలువురు అభినందనలు తెలిపారు

## పంచాయతి ఉద్యోగి కుటుంబానికి సాయం

*గూడూరు, జూన్ 1, ప్రభాతవార్త*

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మండలంలోని జగన్నాయకులగూడెం గ్రామపంచాయతి ఉద్యోగి పెనక నాగయ్య కుటుంబ సభ్యులను గ్రామపంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.5వేలు ఆర్థికసాయమందించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎండి మొహినొద్దీన్తో పాటు బత్తుల వెంకటయ్య, పూల వెంకటస్వామి, రమేష్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.



# 3 నుంచి జిల్లాలో రెవెన్యూ సదస్సులు

## మండలాల వారిగా షెడ్యూల్ విడుద

## ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

*సిరిసిల్ల బ్యూరో జూన్ 01, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి రూపొందించిన భూభారతి చట్టంలో భాగంగా జిల్లాలో ఈ నెల 3వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించ నున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ జా ఒక ప్రకటనలో తెలిపారు. మండలాల వారీగా షెడ్యూలు ఆయన విడుదల చేశారు..బోయినపల్లి మండలంలో..3వ తేదీన దుంద్రపల్లి, విలాసాగర్4వ తేదీన అనంతపల్లె, విలాసాగర్5వ తేదీన మల్కాపూర్, వరదవెల్లి 6వ తేదీన తడగొండ, వరద వెల్లి9వ తేదీన కోరెం, కొదురుపాక 10వ తేదీన కోరెం, నర్సింగాపూర్, 11వ తేదీన బూరుగుపల్లి, నర్సింగాపూర్12వ తేదీన స్తంభంపల్లి, కొత్తపే13వ తేదీన స్తంభంపల్లి, మాన్వా16వ తేదీన బోయినపల్లి, మల్లాపూర్ లో 17వ తేదీన బోయినపల్లిలో..రెవెన్యూ సదస్సులునిర్వహించనున్నారు.చందుర్తి మండలంలో...3వ తేదీన అనంతపల్లి, తిమ్మాపూర్ 4వ తేదీన మూడపల్లి, తిమ్మాపూర్ 5వ తేదీన మూడపల్లి, లింగంపే6వ తేదీన మర్రిగడ్డ, జోగాపూర్ 9వ తేదీన బండపల్లి, సనుగుల 10వ తేదీన బండపల్లి, సనుగుల 11వ తేదీన చందుర్తి, ఎన్గల్12వ తేదీన చందుర్తి, మల్యాల 13వ తేదీన చందుర్తి, మల్యాఇల్లంతకుంటమండలంలో ..3వ తేదీన ముస్కానిపేట, రామాజీపే4వ తేదీన జవారిపేట, తిప్పాపూర్ 5వ తేదీన గాలిపెల్లి, జంగారెడ్డిపెల్లి 6వ తేదీన గాలిపెల్లి, సిరికొం9వ తేదీన తాళ్లపెల్లి, ఇల్లంతకుం10వ తేదీన పొత్తూర్, పెద్దలింగాపూర్11వ తేదీన పొత్తూర్, అనంతారం12వ తేదీన కందికట్కూర్, అనంతగిరి13వ తేదీన కందికట్కూర్, రేపా16వ తేదీన వంతడుపుల, రేపా17వ తేదీన ఒబులాపూర్, రేపా18వ తేదీన వల్లంపట్ల, రేపా19వ తేదీన రహీంఖాన్ పేట, దాచారం20 వ తేదీన వెల్జిపూర్, దాచారంగంభీరావుపేట మండలంలో..3వ తేదీన కుర్దులింగాపల్లి, రామాంజుపురం4వ తేదీన దమ్మన్నపేట, మల్లారెడ్డిపేట 5వ తేదీన గోరంటాల, లింగన్నపేట 6వ తేదీన ముస్తాఫానగర్, లింగన్నపే9వ తేదీన సముద్రలింగాపూర్, ముచ్చ10వ తేదీన సముద్రలింగాపూర్, శ్రీగా11వ తేదీన శ్రీనివాసపూర్, కోళ్లమద్ది12వ తేదీన గంభీరావుపేట, నర్మా13వ తేదీన గంభీరావుపేట, దేశాయిపే16వ తేదీన గజసింగవరం, కొత్తపెల్లి17వ తేదీన లక్ష్మీపూర్, కొత్తపెల్లికోనరావుపేట మండలంలో.....3వ తేదీన కొలనూర్, బావుసాయిపేట, లచ్చపే4వ తేదీన మర్తనపేట, వట్టిమల్ల 5వ తేదీన ధర్మారం, కనగర్తి 6వ తేదీన మల్కపేట, నిజామాబాద్9వ తేదీన కోనరావుపేట, మామిడిపల్లి10వ తేదీన కోనరావుపేట, మర్రిమ11వ తేదీన రామన్నపేట, నిమ్మపల్లి12వ తేదీన నాగారం, సుద్దా13వ తేదీన శివంగాలపల్లి, పల్లిమ16వ తేదీన వెంకట్రావుపే17వ తేదీన కొండాపూర్..ముస్తాబాద్ మండలంలో....3వ తేదీన చిప్పలపల్లి, కొండాపూర్4వ తేదీన నామాపూర్, తుర్కపల్లి 5వ తేదీన మద్దికుంట, ఆవునూర్ 6వ తేదీన బద్దనకల్, గూడూర్9వ తేదీన మొర్రాపూర్, గూడెం10వ తేదీన చీకోడు, మొహినికుం11వ తేదీన మొర్రాయిపల్లి, తెర్లుమద్ది12వ తేదీన ముస్తాబాద్, పోతుగల్..సిరిసిల్ల మండలంలో....3వ తేదీన బోనాల, ముష్టిపల్లి4వ తేదీన సర్దాపూర్, పెద్దూర్5వ తేదీన సిరిసిల్ల, సిరిసి6వ తేదీన సిరిసిల్ల, సిరిస్లి..తంగళ్ళపల్లి మండలంలో3వ తేదీన చింతలఠాణా, గండిలచ్చపే4వ తేదీన చీర్లవంచ, వేణుగోపాలపూర్5వ తేదీన నర్సింహులపల్లి, కస్బెకట్కూర్ 6వ తేదీన తంగళ్ళపల్లి, బద్దెనపల్లి9వ తేదీన మండేపల్లి, ఒబులాపూర్10వ తేదీన బస్వాపూర్, సారంపల్లి11వ తేదీన రామచంద్రాపూర్, నేరెల్ల12వ తేదీన తాడూర్, జిల్లె13వ తేదీన తాడూర్, జిల్లె..వేములవాడ అర్బన్ మండలంలో....3వ తేదీన శాత్రాజ్ పల్లి, సంకేపల్లి4వ తేదీన మారుపాక, చంద్రగిరి5వ తేదీన నాంపల్లి, తెట్టెకుం6వ తేదీన వేములవాడ, తిప్పాపురం..వేములవాడ రూరల్ మండలంలో ...3వ తేదీన జయవరం, ఎదురుగ4వ తేదీన మల్లారం, చెక్కపల్లి5వ తేదీన హన్మాజీపేట, నూకలమర్రి6వ తేదీన బొల్లారం, నూకలమర్రి9వ తేదీన లింగంపల్లి, వట్టెం10వ తేదీన మర్రిపల్లి, వట్టెం11వ తేదీన మర్రిపల్లి, ఫాజుల్ నగర్12వ తేదీన వెంకటాంపల్లె, కొడిముం13వ తేదీన రుద్రవరం, అనుపురం..వీర్నపల్లి మండలంలో...3వ తేదీన అడవిపదిర, మద్దిమ4వ తేదీన కంచర్ల, గర్జనపల్లి5వ తేదీన వీర్నపల్లి, గర్జనపల్లి6వ తేదీన వీర్నపల్లి, వన్ పల్లిఎల్లారెడ్డిపేట మండలంలో3వ తేదీన అల్మాస్పూర్, గొల్లపల్లి4వ తేదీన అల్మాస్పూర్, గొల్లపల్లి5వ తేదీన వెంకటాపూర్, రాజన్నపే6వ తేదీన పదిర, అక్కపల్లి9వ తేదీన పదిర, నారాయణపూర్10వ తేదీన సింగారం, పోతిరెడ్డిపల్లి11వ తేదీన దుమాల, తిమ్మాపూర్12వ తేదీన బండలింగంపల్లి, తిమ్మాపూర్13వ తేదీన కోరుట్లపేట, బొప్పాపూర్16వ తేదీన ఎల్లారెడ్డిపేట, సర్వాయిపల్లి19వ తేదీన ఎల్లారెడ్డిపేట, గుండారంఉదయం 9 గంటల నుంచి మొదలు...జిల్లా లోని ఆయా గ్రామాల్లో నిర్ణయించిన తేదీల్లో రోజూ ఉదయం 09.00 గంటల నుంచి సాయంత్రం 05.00 గంటల వరకు అధికారులు అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పిలుపు నిచ్చారు

# సార్ లారీలు రాకధాన్యం కొనుగోలు కేంద్రంలోనే ఉన్నాది

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



సార్ మాది వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామం మా గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే ఉన్నాది గత నెలలో కురిసిన భారీ వర్షాలకు ధాన్యం మొలకెత్తి సెంటర్ లోనే ఉండిపోయిందాని శనివారం రోజు కలెక్టర్ కార్యాలయనికి వెళ్లి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు లాక్కం బాబు, వినతిపత్రానికి స్పందించిన కలెక్టర్ సివిల్ సప్లై అధికారులకు సూచించి అడవి పదిర కొనుగోలు కేంద్రం నుండి రైతులు అరుగలం కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి ధాన్యం రవాణాకు చర్యలు చేపట్టి త్వరితాగతిన నాలుగు లారీలను పంపడంతో జిల్లా కలెక్టర్ కు సంబందితా అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు కొనుగోలు కేంద్రంలో దాదాపు ఆదివారం రోజుతో ధాన్యం కొనుగోళ్లు పూర్తి అవుతున్నాయని అన్నారు ఇట్టి విషయమై మండల సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు మాట్లాడుతూ రైతుల బాధలు చూసి కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం పూర్తిగా మిల్లులకు చేరి రైతులకు సకాలంలో డబ్బులు రావాలన్న ఉద్దేశంతో లారీల కొరకు కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తే గ్రామంలో ఉన్న కొందరు నాయకులు తామే లారీల కొరకు ప్రయత్నం చేస్తే వచ్చాయని అనడం వారి విజ్ఞతకు తెలుసనీ ఒక్కరు పని చేస్తే తామే చేశామని చెప్పుకోవడం నాయకుల లక్షణం కాదన్నారు, ప్రైవేట్ వ్యక్తులకు ధాన్యం అమ్ముకొంటే కొనుగోలు కేంద్రంలో అమ్మినట్టు చూపించడం, లారీలు రావాలంటే ఒక్క సంచికి 2 రూపాయలు ఇవ్వాలని రైతుల దగ్గర వాసులు చేయడం రైతుల అందరి కోసం కొనుగోలు కేంద్రంలో పని ఇస్తే కొందరి కొరకు మాత్రమే బుక్ కిపర్ పని చేయడం కొనుగోలు కేంద్రంలో ఎవ్వరి ఇష్టం వచ్చినట్టు వారు నడుస్తున్నారని అన్నారు

# అధికారుల నిరక్ష్యంతో ఆగిన బ్రిడ్జి నిర్మాణ పనులు

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*

అధికారుల నిరక్ష్యంతో బ్రిడ్జి నిర్మాణం పనులు రెండు సంవత్సరాలుగా ఆగిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు రెండు సంవత్సరాల క్రితం చీర్లవంచ,వల్లంపట్ల మధ్యలో అదనపు టీఎంసీ కోసం నిర్మించిన కెనాల్ ను సందర్శించి ఆగిన బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూఇల్లంతకుంట మండల పరిధిలోని 10 గ్రామాలు ఇదే కెనాల్ నుండి సిరిసిల్ల జిల్లాకు రావడం జరుగుతుంది అని అన్నారు.కెనాల్ మధ్యలో రవాణా కోసం బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టి థర్టీ పర్సెంట్ పూర్తి అయిన తర్వాత ఎన్నికలు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని అన్నారు.దీంతో మూడు కిలోమీటర్లు అదనంగా తిరిగి చీర్లవంచకు రావడం ప్రయాణం భారంగా మారిందన్నారు.మట్టితో తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేసిన వర్షాకాలంలో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.బ్రిడ్జి కట్టడం కోసం పరిచిన సెంట్రింగ్,సలాకలు జంగు పట్టిపోతున్నాయి అని అన్నారు.ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ,జిల్లా కలెక్టర్,అధికారులు పట్టించుకొని బ్రిడ్జిని పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే ఐదు గ్రామాల ప్రజలతో బ్రిడ్జి కోసం ఉద్యమానికి సిద్ధమవుతామని అన్నారు.





# ఆయా గ్రామాల్లో పోచమ్మ బోనాలు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలములోని నర్సక్కపేట, పొత్తూరు గ్రామాలలో గ్రామ దేవత పోచమ్మ తల్లికి ప్రజలు ఆదివారం బోనమెత్తారు. గ్రామాలలోని ప్రతీ ఇంటి నుండి బోనం అందంగా తీర్చి దిద్ది ఊరేగింపుతో వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. యువకులు, మహిళల కేరింతల మధ్య బోనాలు డప్పు చప్పుళ్లతో ఊరేగింపులో పాల్గొనడం సంతోషాన్ని కలిగించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.వర్షాలు బాగా కురిపించి సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని గ్రామస్తులు గ్రామ దేవతను వేడుకున్నారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వేణు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ఆయా పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



నేడు జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని విజయ వంతం చేయాలని బి ఆర్ ఎస్ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి పిలు పుని చ్చారు.మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో ఉదయం 9గంటల 30నిమిషములకు జెండా ఆవిష్కరణ జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపి టిసిలు,ప్యాక్స్ చైర్మెన్ లు,వైస్ చైర్మన్ లు,డైరెక్టర్లు,జిల్లా, మండల,గ్రామ నాయకులు,మాజీ ఉప సర్పంచ్ లు,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు,డైరెక్టర్లు హాజరు కావాలని కోరారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005 2006 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగానిర్వహించారు.పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థులందరూ ఒకచోట చేరి చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు..పాఠశాలలో గడిపిన జ్ఞాపకాలను,అనుభవాలను నెమరు వేసుకున్నారు.అనంతరం పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు ఆత్మీయ సత్కారం చేసి,జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు..



# ఉచిత పిల్లల వైద్య శిబిరానికి విశేష స్పందన

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని జగ్గాసాగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మెట్‌పల్లి పట్టణానికి చెందిన సిరి పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత పిల్లల వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరం ద్వారా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చిలుక చైతన్య సుమారు 110 మందికి పైగా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు చైతన్య మాట్లాడుతూ..పిల్లల ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిర్లక్ష్యం, అజాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని, వారికి అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో తరచూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు సిరి పిల్లల హాస్పిటల్ వారు పిల్లల కోసం ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని బిజెపి సీనియర్ నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్ అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు వేంగంటి లక్ష్మణ్ గౌడ్, పుల్ల జగన్, బోగ గంగాధర్, ముదాం నర్సింలు, గూడూరి తిరుపతి, ఇలెందుల రాజు, గడ్డం శివరెడ్డి, మార్గం బ్రహ్మానందం, అన్నారం రమేష్, కొమ్ముల రాజపాల్ రెడ్డి, సత్యనారాయణ, బండి శంకర్, రమేష్, బాలరాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల వనభోజన ఆత్మీయ సమ్మేళనం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని గోల్ హనుమాన్ మున్నూరు కాపు పటేల్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే పోచమ్మ పండుగ వనభోజనాలను సంఘ సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం వేకువ జామున సభ్యులందరు డప్పు చప్పులతో పోచమ్మ తల్లి వద్దకు ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి బోనం సమర్పించి, గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈసందర్భంగా సభ్యులందరు పిల్లపాపలు కుటుంబసభ్యులు అందరూ ఒక దగ్గరకు చేరి, పోచమ్మ తల్లికి పూజలు చేసి, సామూహిక భోజనాలతో పాటు, ఆటపాటలతో ఆహ్లాదకరంగా గడిపారు. ఈకార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు కుటుంబాలతో సహ పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి

ఓదెల ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆదివారం జాతర దినం కావడంతో భక్తుల సందడి అధికంగా నెలకొంది ఈ సందర్భంగా భక్తులు వివిధ జిల్లాలతో పాటు వివిధ రాష్ట్రాల నుండి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి తరలివచ్చి స్వామివారికి అభిషేకాలు అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట మొదలగు మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి నీ కోరుకోంగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లన్న దేవుడని వారన్నారు స్వామివారి లీలలు అంతింత కాదని స్వామివారిని కోరుకొని మొక్కగానే ఆపదలు గట్టెక్కించే దేవుడు ఓదెల మల్లికార్జున స్వామిని భక్తులు అన్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు చర్యలు చేపట్టిన ఈవో బి సదయ్య జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి భక్తులకు తగు సౌకర్యాలు ఏర్పాటు చేసినారు.



## నూతన కార్యవర్గం నియామకం

కోరుట్ల, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా స్థాయి ఏటీవైఐ పీఏటీవైఐ జనరల్ బాడీ మీటింగ్ కోరుట్లలోని అస్సంప్షన్ హైస్కూల్లో ఆదివారం జరిగింది. ఈ ఎన్నికలకు ఈ ముఖేష్ తెలంగాణ సెక్రెటరీ జూమ్ మీటింగ్లో, ఎలక్షన్ కు అబ్జర్వర్ గా ఎం. ప్రభాకర్ హాజరై ఎలక్షన్లు నిర్వహించారు. ఈ ఎలక్షన్లో అధ్యక్షునిగా వాసం నవీన్ కుమార్, సెక్రటరీగా కొక్కుల రాజేష్, వైస్ ప్రెసిడెంట్ గా గౌటి రవీందర్, గాజెంగి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా వాసాల రాజు, వాసం సంజయ్ కుమార్, ట్రెజరర్ గా మైపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా గౌటి శ్రీనివాస్, జక్కుల నవీన్, కుత్తల విజయ్, బోరే శ్యామ్, గడ్డం సుమతి, గంగసాగర్, విజ్ఞాన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పిఈటిలు వెంకటరెడ్డి గంగాధర్, చిలుక లక్ష్మీనారాయణ, పిఈటి, పీడీ లు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు అర్హత సాధించిన కోరుట్ల, మెట్‌పల్లికి చెందిన మాస్టర్ తైక్వాండో క్లబ్ ప్లేయర్స్




కోరుట్ల, ప్రభాతవార్త :

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్లో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలు మే 30న నిర్వహించారు. ఈ పోటీల్లో కోరుట్ల, మెట్పల్లి పట్టణాలకు చెందిన మాస్టర్ తైక్వాండో క్లబ్ ప్లేయర్స్ 15 మంది పాల్గొని వరుసగా రెండు గోల్డ్ మెడల్, ఒక సిల్వర్ మెడల్ ,నాలుగు బ్రాంజ్ మెడల్ ,తొమ్మిది పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ సాధించడం జరిగింది. ఈ సర్టిఫికెట్స్ ని, మెడల్స్ ని తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మాస్టర్ కురువ శ్రీహరి చేతుల మీదుగా ప్లేయర్స్ అందుకున్నట్లు మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు, నేషనల్ కోచ్ నావనంది రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ ముత్తా శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ గాండే సంతోష్ కుమార్, జగిత్యాల జిల్లా తైక్వాండో

# మెట్‌పల్లి వార్త

## ఆది శ్రీనివాస్‌కు మంత్రిపదవి కోసం ప్రత్యేక పూజలు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి వరించాలని మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కొండ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు కోరం నవీన్ అరచేతిలో కర్పూరం వెలిగించి స్వామివారికి హారతి ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు పిడుగు తిరుపతిరెడ్డి, నాయకులు ఇల్లెందుల రాజు, పుప్పాల గంగాధర్, నల్ల భూమేష్, ఇట్టేడి రవి, ఎండి ఉస్మాన్, గొర్రె అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే)అధ్యక్షునికి సన్మానం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే హెచ్143)అధ్యక్షుడిగా ఎన్నికైన లక్కం మల్లేష్ యాదవ్ ను అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నాయకులు ఆదివారం పట్టణంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి బండ మల్లేష్‌యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులు రెబ్బటి రాజశేఖర్ యాదవ్, కార్యదర్శి గాడేలా రాజు యాదవ్, జిల్లా యూత్ కార్యదర్శి కుంభం మహేష్ యాదవ్, బీనవేని మహేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భువనేతస్య అనంత పద్మనాభ స్వామి ఆలయ వార్షికోత్సవం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలో స్వయంభు శ్రీ భువనేతస్య అనంత పద్మనాభ స్వామి ఆలయ 22వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు గిరిధరాచార్యులు మునీంద్ర స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు విశేషంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించు కున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో మృతుల కుటుంబాలకు పాడి పరామర్శ...

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన సమిండ్ల రామవ్వ, రాయిశెట్టి రాజయ్య, రిపాలా ప్రశాంత్, టేకు రామ్



చందర్ కుటుంబాలను ఆదివారం యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట మాజీ జడ్పిటిసి దాసారపు ప్రభాకర్, సమ్మిరెడ్డి, అమృత ప్రభాకర్, శమిండ్ల చిట్టి, మర్రి రవి, అప్పని కొమురయ్య, తాళ్ళపల్లి కుమార స్వామి, లోకేష్, చందు, వంశీకృష్ణ, రాకేష్, నాగరాజు, కోరే రాకేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

2002-03 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 22 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గూడూరు జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అట్టహాసంగా జరిగింది. కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని సాధన రిసార్ట్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఉపాధ్యాయులు తమ విద్యార్థి జీవితంలోని అనుభవాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో అట్టహాసంగా అలరించారు. 22 సంవత్సరాల తర్వాత ఇంత మంది ఒకే వేదికపైకి చేరడంతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వారు మరోసారి బాల్యంలోకి వెళ్లి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు జనార్ధన్, రవీందర్, రాజేందర్, మధునయ్య, సునీల్ సుందర్, కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా నిలిచిన చిన్ననాటి మిత్రులు....

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన లింగోజు భాస్కర్ క్యాన్సర్ తో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అతని చిన్ననాటి మిత్రులు 1994-1995 బ్యాచ్ ఎస్ఎస్సి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు అతనికి సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. వారు లింగోజు భాస్కర్ కు రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సహాయం అతనికి కొంత ఆర్థిక భరోసాను కల్పించింది. ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులు లింగోజు భాస్కర్ కు మేమున్నామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివ కుమార్, రాంబాబు, రవీందర్, పున్నం కృష్ణంరాజు, శోభన్ బాబు, లక్ష్మణ్, మహేందర్ రెడ్డి, శంకర్, కృష్ణారెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితులు ఒకరికొకరు అండగా నిలవడం ద్వారా కష్టాల్లో ఉన్న వారికి చేయూతనివ్వడం మానవతా విలువలకు ప్రతీకగా నిలిచింది. ఈ చర్య మానవతా విలువలకు ప్రతీకగా నిలిచింది.



## బండి సంజయ్ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి

### సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాటలు అర్థరహితంగా ఉన్నాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కరీంనగర్ ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యుద్ధంపై వాస్తవాలు మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దేశద్రోహి అనడాన్ని ఇందిరాగాంధీని



విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఆనాడు పాకిస్తాన్ అరాచకాలు చూసి బంగ్లాదేశ్ ప్రజలకు విముక్తి కల్పించిన ఘనత ఉక్కు మహిళ ఇందిరాగాంధీకే దక్కుతుందన్నారు. ఇప్పటిలాగా అమెరికా జోక్యం చేసుకుని యుద్ధం ఆపాలని చూస్తే ఇందిరాగాంధీ వినలేదని ఇందిరా గాంధీ పోరాటపటిమను మెచ్చుకొని బిజెపి వ్యవస్థాపకుడు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయి దుర్గా మాతాగా అభివర్ణించారని, బండి సంజయ్ కుమార్ కు చరిత్ర తెలువకపోతే తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.పది సంవత్సరాలు బిఆర్ఎస్ తో అంటకాగి పార్లమెంటులో అన్ని బిల్లులకు బిఆర్ఎస్ ఎంపిల మద్దతు తీసుకొని బిఆర్ఎస్ అవినీతిలో భాగస్వాములై, ఇప్పుడు బిఆర్ఎస్ కు కాంగ్రెస్ కు ముడి పెట్టడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.వర్షాలు పదిహేనురోజులు ముందు వచ్చినప్పటికి రైతుకు ఎటువంటి నష్టం జరుగకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని, సకాలంలో ధాన్యం కొనుగోలు పూర్తి చేసినందుకు ప్రశంసించాల్సింది పోయి విమర్శించడమేంటని మండిపడ్డారు.పది సంవత్సరాలు బిఆర్ఎస్,బిజెపి కలిసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినప్పటికి చిత్తశుద్ధితో ఆరు గ్యారంటీలను అమలు పరుస్తున్నామని అన్నారు.రాజీవ్ యువవికాసం ద్వారా స్వయంఉపాధి కల్పన కల్పించడాన్ని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడాన్ని చూసి తట్టుకోలేక ఉనికి కోసం విమర్శిస్తున్నారని తెలిపారు.ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,శ్రవణ్ నాయక్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,మ్యాకల నర్సయ్య,వేణు, మేరాజ్,మాసుం ఖాన్,అంజయ్య,నదీం తదితరులు పాల్గొన్నారు.

## మహాశక్తి దేవాలయ పంచాదశ వార్షికోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కరీంనగర్ పట్టణంలోని మహిమాన్విత మహాశక్తి దేవాలయ పంచాదశ 15వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం రోజున కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా జరిగాయి. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వార్షికోత్సవ పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.సనాతన ధర్మం కేవలం నమ్మకం కాదు ఒక జీవన విధానం అని వారు తెలిపారు.



నేటితరం తల్లిదండ్రులను గౌరవించాలని, దేవాలయాలను సందర్శించాలని, సన్మార్గంలో నడవాలని, ధర్మాన్ని రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ వై. సునీల్ రావు, మాజీ కార్పొరేటర్ బండ సుమ, అర్చకులు, భక్తులు,పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## జిల్లా పోలీసులకు పథకాల పంట

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ అధికారులకు సేవా పథకాలు ప్రకటించారు. ఇందులో భాగంగా ఉత్తమ సేవా పథకం నకు కరీంనగర్ కమిషన్ రేట్ నుండి ఎన్ శ్రీనివాస్( స్పెషల్ బ్రాంచ్) సిహెచ్ రాజన్న, ఎన్ భాస్కరాచారి, డి శ్రీనివాస్, సయ్యద్ అంజాద్, వి తిరుపతి, పి రవి(ఏ ఎస్ ఐ లు), ఎండి అబ్దుల్ కొద్దూస్(ఏ ఆర్ ఎస్ ఐ) వి రాజయ్య (హెడ్ కానిస్టేబుల్) బి విజయసాగర్ (హెడ్ కానిస్టేబుల్) ఎండి నసీముద్దీన్ ( పిటిసి ఎస్ఐ), ఎన్ మల్లారెడ్డి (ఏఎస్ఐ సిఐడి) లు ఎంపికయ్యారు. సేవా పథకానికి జి రామ్ రెడ్డి (ఎస్ఐ), ఆర్ రవీందర్ రెడ్డి ,ఎండి మోహిత్ అలీ, ఎం కాంతయ్య, కే రామచంద్ర రెడ్డి ,ఎండి ఖదీర్, సిహెచ్ శ్రీనివాస్, ఎండి ఇక్బాల్, ఏ శంకరయ్య, ఎం సుధాకర్, ఎం యాదగిరి, ఎండి నజీముద్దీన్ పి లక్ష్మీనారాయణ ,పి రాజు రెడ్డి, ఏం సత్తయ్య, ఎం రాయిబోస్, పి రాంప్రసాద్ ,ఎండి బాసు, ఎన్ శ్రీనివాసచారి ,ఎండి కాజా పాషా, ఏ రవీందర్, డి మల్లేశం, వి బాలరాజు, వి మల్లారెడ్డి, కే కరుణాకర్ ,పి శ్రీనివాస్, ఎండి బాగ్దాద్ ,బి గౌరయ్య, ఆర్ మొగిలయ్య ,ఎన్ సంపత్, సయ్యద్ గయాజుద్దీన్, ఈ వేణు డి రవీందర్, ఎం స్వామి రావు, నరేష్, (సిఐడి), ఆర్ మంగీలాల్ (సిఐడి) లు ఎంపికయ్యారు. పథకాలకు ఎంపికైన వారందరికీ ఉత్తమ సేవా పథకానికి గాను 30 వేల నగదు బహుమతి సేవా పథకానికి 20వేల నగదు బహుమతి అందుకోనున్నారు.

## యువకుడి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:**

వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించిన యువకుడికి కౌన్సిలింగ్ నిర్వహించి అతని ప్రాణాలను కానిస్టేబుల్ రక్షించిన



ఘటన ఆదివారం కొత్తపల్లి మండలం బావుపేట గ్రామంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.కొత్తపల్లి మండలం బావుపేటకు చెందిన నేరెళ్ల సన్నీ అలియాస్ దయాసాగర్ కుటుంబ సభ్యులతో గొడవపడ్డాడు. అనంతరం తన ఉన్మాద చర్యలకు పాల్పడి ఇంట్లోని వస్తువులను చిల్లర వందర చేయడంతో పాటు కుటుంబ సభ్యులపై దాడికి దిగాడు. కుటుంబ సభ్యుల చర్యలను నిరసిస్తూ గ్రామంలోని వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. కానిస్టేబుల్ విజయరావు డయల్ 100 ద్వారా సమాచారం అందుకుని అక్కడకు చేరుకున్నాడు. వాటర్ ట్యాంక్ ఎక్కిన సన్నితో మాట్లాడుతూ కౌన్సిలింగ్ నిర్వహించారు. సన్నీ షరతులకు అనుగుణంగా కుటుంబ సభ్యులను ఒప్పించి వాటర్ ట్యాంక్ దింపి అతని ప్రాణాలను రక్షించడంతోపాటు కుటుంబ సభ్యుల మధ్య ఏర్పడిన గొడవలను సద్దు మణిగించేందుకు వారితో కొన్ని ఒప్పందాలు చేయించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. వాటర్ ట్యాంక్ ఎక్కి బెదిరింపులకు పాల్పడిన యువకుడికి కౌన్సిలింగ్ నిర్వహించి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ విజయ రావు ను కరీంనగర్ రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ నగ్రాల, సిఐ ఏ నిరంజన్ రెడ్డి, కొత్తపల్లి ఎస్ఐ లు అభినందించారు.

## నేడు ప్రజావాణి రద్దు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కరీంనగర్ కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల నేపథ్యంలో ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో ఆదివారం వివరించారు....

# గరిబోళ్ల సొంతింటి కల.. నెరవేరబోతుంది..

## పదేళ్ల నిరిక్ష్యణకు.. ఇంటి పట్టాలు ఇచ్చి.. తెరదించిన కాంగ్రెస్ నేత ప్రణవ్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో పేద, మధ్య తరగతి కుటుంబాలు ఇటు మండల కేంద్రాలలో, అటు గ్రామాలలో ఈరోజు వరకు సొంతిళ్లు లేక, మరికొందరికి కట్టుకొవడానికి స్థలం లేక పదేళ్ల పాటు నిరిక్షించిన పేదివాడి సొంతింటి కల.. నిరక్షణకు తెరదించుతూ, పేదలకు ఇండ్ల పట్టాలు అందజేసిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్. వివరాల్లోకి వెళ్తే.. ఆదివారం జమ్మికుంట పట్టణ పరిధిలోని 1, 2, 19, 24 వార్డులలో పేదలకు ఓడితల ప్రణవ్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు దేశిని స్వప్నకోటి, బొంగోని వీరన్న, మారపెల్లి భిక్షపతి, సాయిని రమ నాయకుల ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో గ్రామాగ్రామాన పేదింట సొంతింటి కల నెరవేరబోతున్నదని ఆయన అన్నారు. అర్హులైన లబ్దిదారులకు పట్టాలు చేతికి ఇవ్వడంతో లబ్దిదారులు బావాద్వేగానికి గురైయ్యారు. నాడు 10ఏళ్లు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో ఒక్క ఇంటిని కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15మాసాలల్లోనే ఇచ్చిన మాట తప్పకుండా పేదలకు అండగా నిలుస్తున్నదని ప్రణవ్ గుర్తు చేసారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లు మాత్రమే నేడు సాక్షాలుగా నిలుస్తున్నాయని, తిరిగి పదేళ్ల తర్వాత అదే పార్టీ పేదలకు అండగా నిలవడం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని.. రేపు చేయబోయే పనినే చెబుతుందని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని ప్రణవ్ స్పష్టం చేసారు. సోషల్ మీడియాలో గొప్పలు చెప్పుకునే నాయకులు హుజురాబాద్ నియోజకవర్గంలో 10 సంవత్సరాల కాలంలో ఒక్క డబుల్ బెడ్‌రూం ఎందుకు ఇవ్వలేదో..? హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు బేషరతుగా సమాధానం చెప్పాలని ప్రణవ్ డిమాండ్ చేసారు. నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలైన రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు రవాణా సౌకర్యం లాంటి సంక్షేమ పథకాలు ప్రజల ఆధారణ పొందాయన్నారు. జమ్మికుంట, నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాలలో పేదలకు అందవల్సిన సంక్షేమ పథకాలను మాట తప్పకుండా అమలు చేస్తామని, ఒక్కొక్కటిగా చేస్తు వస్తున్నామని ప్రణవ్ అన్నారు.





## నేటి నుండి రైతన్నలకు భూ భారతి పండుగ..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బక్కపేద రైతులకు ఎక్కడ అన్యాయం జరగకుండా ఒక్క గుంట భూమి మొదలుకుని, ఎన్ని ఎకరాల వరకు అయిన వారు కష్టపడి సంపాదించుకున్నది. వారి కుటుంబాల తాత, తండ్రుల ద్వారా వంశపారం పర్యం సంబంవించిన భూములకు జూన్ రెండోవ తేది నుండి పూర్తి స్థాయి రక్షణ రైతుల భూములకు ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయడం జరిగిందని, ఎక్కడి పోయిన మీ భూములు మరొక్కరికి అన్యాక్రాంతం కాకుండా మీకు భరోసాగా మీ పేరున నిలుస్తాయని ఇది మన తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి చేసిన అతి పెద్ద భూ భారతి చట్టమని కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. ఈ రోజు నుండి రైతుల భూమి నుండి సహకారా సంఘాలలో, ప్రభుత్వ రంగ బ్యాంకులలో మీ భూములపై పంట రుణాలు పొందే సౌకర్యం పొందే అవకాశం ఉందన్నారు. ఎక్కడైన భూముల దస్తావేజులలో ఒక రకంగా, భూమి మోకమీద ఎలాంటి వ్యత్యాసం ఉన్న, తప్పుగా పేర్లు దొర్లిన నియోజకవర్గం వ్యాప్తంగా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో 3వ తేది నుండి ప్రభుత్వం గ్రామ సభలు, గ్రామ పంచాయితీలలో నిర్వహిస్తుందని, అక్కడ రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే అక్కడిక్కడే పరిష్కరిస్తారని ప్రణవ్ రైతులకు విజ్ఞప్తి చేసారు. ఈ భూ పట్టాల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనంగంటి మల్లయ్య, సుంకరి రమేష్, సాయిని రవి, మహ్మద్ సజ్జు, మొలుగూరి సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్ర సతీష్ రెడ్డి, గూడెపు సారంగపాణి, పాతకాల సత్యం, ఖదీర్, సలీంలతో పాటు పలువురు పాల్గొన్నారు.



హుజురాబాద్ మున్సిపాలిటీల పరిధిలోని అర్హులైన పేదలందరితో పాటు


## నేడు హుజురాబాద్ లో 2కె రన్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 2వ తేది సోమవారం హుజురాబాద్ పట్టణంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... పట్టణంలోని యువతి యువకులు క్రీడాకారులు వాకర్స్ అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రారంభమయ్యే 2కె రన్ ను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



# హుజూరాబాద్ వార్త



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జమ్మికుంట టౌన్/రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని గౌతమి హైస్కూల్ లో 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులంతా ఒకచోట కలుసుకొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం చిన్నతనంలో చేసిన



జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని చిన్ననాటి స్నేహితులంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల విద్యా బోధనతో పాటు వారు నేర్పిన మంచి నడవడిక వల్ల ఉన్నత స్థానంలో ఉన్నామని తెలియజేశారు.

**-- తనుగులలో....**

జడ్‌పిహెచ్ఎస్ 2007-2008వ బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో సుమారు 17 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఇన్ని రోజులు ఎక్కడ ఉన్నారో తెలియదు, ఊరుకోకరు ఉద్యోగరీత్యా, కుటుంబ బాంధవ్యాల రిత్యా, బాధ్యతతో సతమతమయ్యే మిత్రులంతా 17 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరి బాధలు ఒకరు కష్టసుఖాలు తెలుసుకున్నారు. స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అంటూ కేరింతలు కొడుతూ ఆటపాటలతో డ్యాన్సులతో అదరగొట్టేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురోజు వెంకటేశ్వర్లు, మంగళపల్లి సంపత్, కొండపాక తిరుపతి, సంకీస రమాదేవి, పూర్వ విద్యార్థులు జూపాక ప్రభాకర్, వాసాల రాజ్ కుమార్, రుద్రవరం రాకేష్, గోనే రాజు, గుంటి రవి, సిరిసేటి శ్రీకాంత్ జ్యోతి, ప్రియాంక, ప్రేమిజ, మౌనిక, అపర్ణ, లత, సుమలత, ప్రేమలత, స్వప్న, అనూష, అమల, సజన, మమత, స్వప్న, రాములు, మధుకర్, అనిల్, ప్రశాంత్, సతీష్, రాజు, రాజశేఖర్, గోనె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతిడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్...

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న పూలాల కుమార్ అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందిగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ మృతుని నివాసానికి వెల్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, సాయిని రవి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- అవతరణ దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





పెద్దపల్లి జిల్లాలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చేస్తున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జూన్ 2న రాష్ట్రం ఆవిర్భవించి 11 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జూన్ 2న జరిగే అవతరణ దినోత్సవ వేడుకలకు మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద ముఖ్యఅతిథిగా హాజరు అవుతారని, ఉదయం 9.45 గంటలకు ముఖ్య అతిథి కలెక్టరేట్ కు చేరుకుంటారని, ఉదయం 9.50 గంటలకు గౌరవ వందనం, ఉదయం 9.51 నుంచి 9.58 వరకు అమరవీరులకు నివాళి ఉంటుందని అన్నారు. వేడుకలలో ఉదయం 10 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలపన, తెలంగాణ జీతాలపన కార్యక్రమాలు ఉంటాయని , ఉదయం 10.11 నుంచి 10.15 వరకు పరేడ్ ఉంటుందని, అనంతరం ముఖ్యఅతిథి తన సందేశం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం రైతులకు విత్తనాలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. అవుతున్న దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందిగా పూర్తి చేయాలని, సౌండ్ సిస్టం, విద్యుత్ సరఫరా, డయాజ్, టెంట్ , బ్యారికేడ్లు వంటి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి.వేణు, డీసీపీ కరుణాకర్, ఎసిపి గజ్జి కృష్ణ, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల, బాలుర 2004-2005 పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గోల్డెన్ ఫంక్షన్ హాల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.వారు చదువుకున్న ఆనాటి రోజులను మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల,రాంమోహన్‌రావు, రమేష్,రవికుమార్,శ్రీనివాస్ రెడ్డి పూర్వ విద్యార్థులు వనిత,నాగరాణి,లావణ్య, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## వేడుకల ఏర్పాట్ల పరిశీలన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియా సిఇఆర్ క్లబ్‌లో నేడు జరుగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల కు సంబంధించిన ఏర్పాట్లను ఏరియా ఎస్ఓటూ జిఎం ఎం.రాముడు అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. వేడుకల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న స్టాల్స్, స్టేజ్, వేడుకలకు వచ్చే అతిథులకు సిటింగ్ ఏర్పాట్లను ఈ సందర్భంగా పరిశీలించారు. ప్రధాన వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, మహిళలచే కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఏరియా వర్క్ షాప్ ఇన్‌చార్జ్ సతీష్ చక్రవర్తి, జెఇ సివిల్ రాధాకృష్ణ, సూపర్ వైజర్ బాబు తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో ఉత్తమ ఉద్యోగులు వీరే

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.





సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఉత్తమ అధికారిగా ఏరియా ఇంజనీర్ ఎం.నర్సింహా రావు, ఉత్తమ ఉద్యోగిగా ఓసిపి 3 సిహెచ్‌పి ఫిట్టర్ బుర్ర రమేష్‌లు ఎంపికైనట్లు డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ అధికారికి కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు జరిగే ప్రధాన వేడుకలలో సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం ఐఆర్ఎస్ చేతుల మీదుగా బహుమతి అందుకోనున్నారని, ఉత్తమ ఉద్యోగిని యైటింక్లయిన్‌కాలనీ సిఇఆర్ క్లబ్‌లో నిర్వహించే వేడుకల్లో ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య చేతుల మీదుగా సన్మానించడం జరుగుతుందని తెలిపారు.

## ఏర్పాట్లను పరిశీలించిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో నేడు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను జిఎం డి.లలిత్ కుమార్, వివిధ డిపార్ట్ మెంట్ అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఫుడ్ కోర్ట్ స్టాల్స్, కళాకారులచే ధూం ధాం, కనుల విందు చేసే తెలంగాణ కల్చరల్ షో, జబర్దస్త్ కళాకారులచే పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వేడుకలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. యూనియన్ ప్రతినిధులు, మేనేజ్‌మెంట్ ఒకరికొకరు సహకరించుకుంటూ ఈ సారి నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కన్నుల పండుగగా జరుపాలని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తలపించే విధంగా ఏర్పాట్లు ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలుగకుండా ప్రతిఒక్కరూ వేడుకలను విజయవంతం కావడంలో కృషి చేయాలని కోరారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో 2004 -2005 పదవ తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వారికి చదువులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.20 సంవత్సరాల పదవ తరగతి విద్యార్థులు ఒక్క తాటిపై కలుసుకోవడంతో విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు మోహన్ ,చంద్రయ్య, శ్రీధర్ ,రామకుమారి మధు, పర్మిన్ ,సాహిన, ప్రవంత్రి ,రజిని, రజిత ,అరుణ ,సుస్రవంతి, శ్రీలత, అంజలి, శ్రీనివాస్, వీరేశం, నరేష్, నరేందర్, శ్రీనివాస్ ,శ్రీకాంత్ ,మల్లేష్ ,లక్ష్మణ్ రాజు, సాయి ,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన కోలుముల ఫౌండేషన్


జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సుంకే స్రవంతి ఇటీవల మరణించగా వారి కూతురు హిమశ్రీ , వజ్రమ్మ కుటుంబానికి అబ్బాపూర్ గ్రామ ఫౌండేషన్ సభ్యులు కొమ్ము రాజేశం 5000రూపాయలు అందించడం జరిగింది. అబ్బాపూర్ గ్రామంలో కోలుముల దామోదర్ చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమ్ము రాజేశం, జక్కని మల్లేశం,పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, కచ్చు కొమురయ్య, కోడూరి రామ్మూర్తి,కొమ్ము స్వామి,మల్లెత్తుల ప్రశాంత్,ప్రవీణ్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గోదావరిఖని, ప్రభాతవార్త.



మార్కండేయ కాలనీలోని వాణి విద్యా విహార్ పాఠశాలలో 1999 2000లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. అడ్డగుంటపల్లి ఎస్ఎస్ బ్యాంకెట్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సమ్మేళనానికి సుమారు 100 మంది పైబడి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత స్మృతులను తలుచుకుంటూ ఆనందంగా గడిపారు. చదువు నేర్పించిన గురువులను ఘనంగా సన్మానించారు.

## అమరుల త్యాగఫలమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ వద్ద తెలంగాణ అమరవీరులకు కొవ్వత్తుల తో ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థుల , అమరుల త్యాగాల ఫలితమే ఈ రాష్ట్రం సిద్ధించిందని వారి త్యాగాలు మరువలేనివి అని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక తెలంగాణ



రాష్ట్రం కోసం అమరవీరుల ఆత్మబలిదానాలు , ఉద్యమకారుల అనితర త్యాగాల వల్ల ఈ రాష్ట్రం వచ్చిందన్నారు కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో రాష్ట్రం కోసం అమరులైన వారికి కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించడం జరిగింది అని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పిట్టల కొమురయ్య ,మాడిశెట్టి శంకర్,బండారి చంద్రయ్య ,జీగురు రాజేందర్ ,తొట్ల ఉదయ్ ,చిక్కుడు మధుకర్ ,యాదగిరి రమేష్ ,కర్రె మధు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా సోమ పరుశరాములు

తంగళ్ళపల్లి,ప్రభాత వార్త:



తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా సోమ పరుశరాములు సంఘ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు పరుశరాములు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.తన ఎన్నికకు సహకరించిన ముదిరాజ్ సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### -ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 29వ వార్డులో ఈద్గా వద్ద 15 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి , దగ్గులమ్మ ఆలయం దగ్గర 21 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణం అభివృధి నా లక్ష్యం...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండతో జగిత్యాల సమగ్ర అభివృద్ధి..జగిత్యాల పట్టణంలో రహదారులు,పార్కులు,మార్కెట్ లు,ఓపెన్ జిమ్ లు,డివైడర్ లు,విద్య,వైద్యం అభివృద్ధి చేశాం.గాంధీనగర్ నుండి చల్ గల్ వరకు 18 కోట్ల తో బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు 29 వ వార్డులో దాదాపు 1 కోటి 50 లక్షలతో పనులు చేశాం...1 కిమీ మేర యావర్ రోడ్డు విస్తరణ చేపట్టాం..త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు,కేంద్ర మంత్రులను సైతం కలవడం జరిగింది..ముదిరాజ్ లు,ముస్లింలు ఉండే ప్రాంతం ఐకమత్యం తో ఉండే ప్రాంతం 29వ వార్డు.రానున్న రోజుల్లో పట్టణం అభివృద్ధి కి చేస్తా..రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన , డి ఈ వరుణ్ శరన్,మాజీ కౌన్సిలర్ పంబల రాము, బాలే శంకర్,దుమాల రాజ్ కుమార్,మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్,రాజాక్,ముకీద్, కుసర్, పటేల్ జనపురం రాజేందర్ ,జంగిలి బాబు, లింగం ,భీమయ్య ,పెద్దక్క, నరసవ్వ, లచ్చక ,జయ, రమ్య, గంగు,గిరి,మహేష్,రవి శంకర్,రాజు,మాజీ కౌన్సిలర్లు ,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి సహకరించాలి

### - కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.

కొత్తగూడెం, మే 17 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. జిల్లాలో విద్యుత్ ఉప కేంద్రాలు, కార్యాలయాల శంకుస్థాపన మరియు హై లెవెల్ బ్రిడ్జిల ప్రారంభోత్సవ శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క మల్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ డి ఓ సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ. జిల్లాను అభివృద్ధి పదంలో నిలిపేందుకుగాను ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కొత్తగూడెం జిల్లా అన్ని వనరులు పుష్కలంగా ఉన్నాయని జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు గాను పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసి ఉన్నదని వాటిని ఉప ముఖ్యమంత్రి కి వివరించారు.

## కురుమ సంఘం అధ్యక్షునిగా రమేష్

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



మండలములోని రహీంఖాన్ పేట గ్రామ పరిధిలో గల ఎర్ర నర్సుపల్లె కురుమ సంఘం అధ్యక్షుణ్ణి ఆదివారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.కురుమ సంఘం నూతన అధ్యక్షునిగా రమేష్ ను సభ్యులు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షుడుగా తొత్తుల్ల ఎల్లయ్య,కోశాధికారిగా తొత్తుల్ల ఐలయ్య ఎన్నుకోబడ్డారు. అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. సంఘ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రిటైర్డు ఉద్యోగుల సమస్యలపై ప్రస్తావించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

జెబిసిసిఐ స్టాండరైజేషన్ కమిటీ ఎజెండాలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రస్తావించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రామచందర్ రావు, ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ కోరారు. బొగ్గుగని కార్మికులకు సవరించిన క్యాడర్ స్కీంపై చర్చించడానికై ఈనెల 6న కోల్ఇండియా హెడ్ ఆఫీస్ కోల్‌కత్తాలో యాజమాన్యం,కార్మికసంఘ నాయకులతో జెబిసిసిఐ స్టాండరైజేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయనున్నారని,గత డిసెంబర్‌లో జరిగిన సమావేశంలో మినిట్స్ 8వ అంశంలో అధికారులకు జనవరి,2017 నుంచి20 లక్షల గ్రాట్యుటీ సీలింగ్ అమలు పర్చినట్లుగా రిటైర్డ్ ఉద్యోగులకు కూడా అదే తేదీ నుంచి అమలు పరచాలని డ్రాఫ్ట్ చేయడం జరగనుందని, ఈ నెలలో జరిగే సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యను ఎజెండాలో పొందుపరచి చర్చించి త్వరగా అమలు పరచాలని వారు విజ్ఞప్తి చేశారు.

## భీమ అక్కను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ నాయకులు దాసు తల్లి భీమక్క అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .వెంట నాయకులు కుసరి అనిల్,ప్రశాంత్ రావు,గంగాధర్,కత్రోజ్ గిరి,ములసపు మహేష్,రంగు మహేష్,తదితరులు ఉన్నారు.

## అపి, రోటరీ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ పావని కంటి ఆసుపత్రిలో అపి రోటరీ క్లబ్ జగిత్యల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 19 మంది నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ , అనంతరం ఉచిత కంటి అద్దాలు మందులను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో డా.విజయ్, నాయకులు బిట్ల నరసయ్య, కూతురు రాజేష్, పరశురాం గౌడ్ ,యం ఏ ఆరిఫ్, ఏనుగుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త




## గంగాధర మండలంలో జూన్ 3 నుంచి రెవెన్యూ సదస్సులు

గంగాధర,ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టంపై జూన్ మూడవ తేదీ నుండి 17 వ తేదీ వరకు గంగాధర మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలోని గ్రామ పంచాయతీలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు మండల తహశీల్దార్ అనుపమ రావు తెలిపారు. రెవెన్యూ అధికారులతో కూడిన రెండు బృందాలతో కలిసి ఈ రెవెన్యూ సదస్సును నిర్వహిస్తామని అన్నారు.కే. ప్రవీణ్ కుమార్(గిర్దావర్ 1), ఆధ్వర్యంలోడి. కుమార్ (సర్వేయర్)ఏ. తిరుపతి (జూనియర్ అసిస్టెంట్), జె. రమేష్ (రికార్డ్ అసిస్టెంట్) ఎస్. రాజు (విఆర్ఏ) కె. సంతోష్ (విఆర్ఏ) లతో ఒక బృందం, సంతోష్ కుమార్(గిర్దావర్2) ఆధ్వర్యంలో పి.కిషన్(జూనియర్ అసిస్టెంట్) బి.లక్ష్మయ్య (రికార్డ్ అసిస్టెంట్) ఎమ్.శ్రీనివాస్(రికార్డ్ అసిస్టెంట్) టి.మునీందర్(వీఆర్ఏ) ఎస్.శ్రీనివాస్(విఆర్ఏ) ఏం.అనిల్(వీఆర్ఏ) లతో మరొక బృందం గా ఏర్పరచి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తాయని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. అలాగే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కోరారు. మొదటి బృందం జూన్ 3వ తేదీన ఇస్లాంపూర్, 4వ తేదీన కాచిరెడ్డిపల్లి, 5వ తేదీన నరసింహులపల్లి, 6వ తేదీన సర్వారెడ్డిపల్లి, 9వ తేదీన కొండాయపల్లి, 10వ తేదీన వెంకటాయపల్లి, 11వ తేదీన నారాయణపూర్, 12వ తేదీన నాగిరెడ్డి పూర్, 13వ తేదీన బూరుగుపల్లి, 16, 17 వ తేదీలలో గంగాధర లలో..రెండవ బృందం 3వ తేదీ ఆచంపల్లి, 4వ తేదీ ఒద్యారం, 5వ తేదీ న్యాలకొండపల్లి, 6వ తేదీ కురిక్యాల, 9వ తేదీ మల్లాపూర్, 10,11వ తేదీ గట్టుబూత్కూర్, 12,13వ తేదీ గర్శకుర్తి, 16వ తేదీ ఉప్పరమల్యాల, 17వ తేదీ ర్యాలపల్లి, గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.

## సిసి రోడ్డు మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి వినతి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని శివకేశవాలయం సమీపంలో ఉన్న సమ్మక్క సారలమ్మ గద్దల వద్దకు సిసి రోడ్డు మంజూరు చేయాలని పలువురు కుల సంఘాల అధ్యక్షులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు సమ్మక్క సారలమ్మ గద్దె నుండి శని కుంట రోడ్డు వరకు వరకు జ్ఞాన సరస్వతి ఆలయం పక్కనుండి సిసి రోడ్డును మంజూరు చేయాలని కుల సంఘాల అధ్యక్షులు కోరగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించి నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కుల సంఘాల అధ్యక్షులు సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ కార్యనిర్వాహకులు చీకట లచ్చయ్య పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు దండ రాజయ్య కుల సంఘాల అధ్యక్షులు వద్దూరి సుధాకర్ నాయకులు నలుమాచరామకృష్ణ సిరిపురం గంగయ్య క్యాతం పురుషోత్తం దండే రవీందర్ పలువురు పాల్గొన్నారు.

## వేర్వేరు చోట్లా రెండు రోడ్డు ప్రమాదాలు

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 17

మండలంలో రెండు చోట్ల వేర్వేరు రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటన శనివారం చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే మండల కేంద్రం నుండి నెల్లికుదురు వైపు వెళ్తున్న ఆటో పెట్రోల్ పంపు వద్ద అదుపుతప్పి పొలాల వైపు వెళ్ళింది ఎవరికి ఎలాంటి హాని జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు కాగా నరసింహుల పేట మండలంలోని పెద్దనాగారం కొనుగోలు కేంద్రం నుండి కేసముద్రం మిల్లుకు వాంకుడోత్ వీరన్న ధాన్యం బస్తాలు తరలిస్తున్న ట్రాక్టర్ చిన్ననాగారం వద్ద అదుపుతప్పి మోరీలో పడిపోయింది

# రాజన్న ఆలయ గోశాల నిర్వహణలో పూర్తి నిర్లక్ష్యం

- కోడెల మృతికి కారుకులైన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి
- బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహా రావు


వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోశాల నిర్వహణలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, కోడెలు పిట్టల రాలడమే ఇందుకు నిదర్శనమని బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు అన్నారు. కోడెల మృతికి కారకులైన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా చీమ చిటుక్కుమన్న మాట్లాడే స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోడెల మృత్యువాత పడుతున్న ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. గత ఆరు మాసాల క్రితం మంత్రి కొండా సురేఖ ఇచ్చిన సిఫారసు లేఖతో ఒకరికి 60 కోడెలు కేటాయించడం ద్వారా ఈ పంపిణీ ఆగిపోయిన విషయం తెలిసిందేనని చెప్పారు. తెలంగాణలోనే ఇంట్లో శుభ కార్యం జరిగే ముందుగా రాజన్నకు మొక్కులు చెల్లించుకునే ఆనవాయితీలో భాగంగా ప్రతినిత్యం స్వామివారికి కోడెలు సమర్పిస్తున్నారని తెలిపారు. మరోవైపు గుడి బంద్ చేస్తారన్న ప్రచారంలో భాగంగా భక్తులు ప్రతినిత్యం వేలాదిగా తరలిస్తూ అత్యంత ప్రతిపాత్రమైన స్వామివారికి నిజకోడెను కూడా భక్తులు సమర్పించుకుంటున్నారని తెలిపారు. ఆరు మాసాలుగా కోడెల పంపిణీ ప్రక్రియ నిలిచిపోగా దీంతో తిప్పాపూర్ గోశాలలో కేవలం 500 కోడెలు మాత్రమే ఉంచే స్థలంలో 1200కు పైగా కోడెలను ఉంచడం ద్వారా అనారోగ్యం బారీన పడి సరైన ఆహారం అందక మృత్యువాత పడుతున్నాయని అన్నారు. సాక్షాత్తు పశువైద్యాధికారులే దీన్ని నిర్ధారించడం దురదృష్టకరమని అన్నారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడె మొక్కు ద్వారా సాలిన 22 కోట్ల ఆదాయం వస్తుండగా కనీసం వాటికి ఆహారం పెట్టలేని దుస్థితిలో రాజన్న ఆలయ అధికారులు, ఈ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని అన్నారు. ఇకపై రాజన్న కోడెలకు శాశ్వత పరిష్కారంగా 50 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి, వాటిని కాపాడి భక్తుల మనోభావాలను గౌరవించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే భక్తుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆన హెచ్చరించారు. రాజస్థాన్ ప్రాంతంలో 2వేల ఎకరాల్లో 1లక్ష 50వేల కోడెలను సంరక్షిస్తున్నారని, అక్కడి లాంటి ప్రదేశాలకు వెళ్లి అధ్యయనం చేసి కాపాడాలని సూచించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, క్రాంతి కుమార్, రామతీర్థపు రాజు, నరాల శేఖర్, సిరిగి రామచందర్, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, గోలి మహేష్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ఈర్లపల్లి రాజు, ముద్రకోల వెంకటేశం, నరాల దేవేందర్, నీలం శేఖర్, మల్లేశం, రాజు, పోతు అనిల్, సందీప్ తదితరులున్నారు.

## ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం

చందుర్తి, జూన్ 01: ప్రభాతవార్త:



రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పిస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఆదివారం చందుర్తి మండల కేంద్రంలో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ పంటల పెట్టుబడి యానికి తోడు, సుమారు 14 పంటలకు మద్దతు ధర కల్పిస్తూ రైతుల శ్రేయస్సు కై బిజెపి పాటుపడుతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ రైతుల పక్షపాతిగా ఫసల్ బీమా యోజన, సబ్సిడీపై ఎరువులను అందజేయడంతో వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు సాగర్, నాయకులు శ్రీనివాస్, రాకేష్ మల్లేశం, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఏలాంటి అందోళన చెందొద్దు

నెల్లికుదురు, మే 17, ప్రభాతవార్త

అధికారులు అప్రమత్తంగా ఉండి, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. శనివారం మండల కేంద్రం నెల్లికుదురుతోపాటు మండలంలోని ఎర్రబెల్లిగూడెం, మదనతుర్తి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. సందర్శనలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రిజిస్టర్లను, కాంటాలు పెట్టిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే విషయాన్ని పరిశీలించి, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరిపడి గన్ని బ్యాగులు, ధాన్య తడవకుండా చర్యల్లో భాగంగా టార్పలిన్లను అందుబాటులో ఉంచాలని, క్లస్టర్ అధికారులు, తహశీల్దార్ సంబంధిత కేంద్రాలను ఉదయం, మధ్యాహ్నం, సాయిత్రం మూడుసార్లు పరిశీలిస్తు సమస్యలు లేకుండా చూసుకోవాలని తగు సూచనలు, సలహాలు అందచేశారు. జిల్లా కలెక్టరేట్ లో దాన్యం కొనుగోళ్లపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూంలో సమస్యల నివృత్తి కొరకు అదనపు అధికారి రెవిన్యు విర్రబ్రహ్మాచారి అందుబాటులో ఉంటారని తెలిపారు. మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యానవన అధికారి జీనుగ మరియన్న, స్థానిక తహశీల్దార్ రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లూజ్ వైర్లను తొలగించండి

### పట్టించుకోని విద్యుత్ అధికారులు

ప్రభాతవార్త కోనరావుపేట:



ప్రమాదాలు జరుగుతే తప్ప విద్యుత్ అధికారులు పట్టించుకోరా అని కొలనూరు గ్రామంలో సుద్దాల నరేష్ అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు నా భూమిలో లూజు వైర్లు ఉన్నాయి ఒక స్తంభం కావాలని చాలాసార్లు సెస్ అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్న విద్యుత్ అధికారులు పట్టించుకున్నదం లేదు గత రెండు సంవత్సరాల క్రితం తన పంట పొలంలో పనిచేస్తుండగావిద్యుత్ షాక్ తగిలింది అదేవిధంగా వరి కోస్తుండగా హార్వెస్టర్కు విద్యుత్ షాక్ తగిలిందని రెండు సంవత్సరాల క్రితం ఇదే రైతుకు అదే వైర్ల కింద కరెంటు షాక్ఇవ్వడం జరిగింది ఒకసారి హార్వెస్టర్ వరికోసే టైంలో కూడా షాక్ ఇవ్వడం జరిగింది ఇకముందు రైతులకు ప్రాణ నష్టం జరిగితే అది పూర్తిగా సెస్ అధికారుల నిర్లక్ష్యం వల్లేఇప్పటికైనఅధికారులు స్పందించి వెంటనే స్తంభం వేయించి రైతుల ప్రాణాలు కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నాము

## ప్రజాధనం వృధా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి

### బిజెపి మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు

గణపురం మార్చి 05 ప్రభాతవార్త

ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిన10 మంది ఎమ్మెల్యే ల పై అనర్హత వేటు వేయకూడదని సుప్రీంకోర్టు లాయర్లకు 22 లక్షల లు ఫీజుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న ప్రజాధనాన్ని తన పార్టీ కోసం వాడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలుకు నిధులు లేవంటూ ప్రజా ధనాన్ని పార్టీ కోసం వాడుతున్నారని వారిపై అనర్హత వేటు పడితే నష్టం ప్రభుత్వానికా లేక పార్టీ కా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

# వేములవాడ వార్త

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభాతవార్త, కొనరావుపేట:



పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల పెల్లి ప్రభాకర్ అన్నారు ఆదివారం మండలంలోని మల్కాపేటగ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ఎమ్మెల్యే విప్ ఆది శ్రీనివాస లక్ష్యమని ఎన్నికలముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో కర్రోళ్ల భాస్కర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోర్ర రవీందర్, పాకాల వినయ్ గౌడ్, కార్తీక్ గౌడ్, బోయిన దేవరాజు, కుంట వెంకటేష్ ఎదురుగట్ల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వేతన చట్టాల అమలుకు కృషి చేయాలి

చందుర్తి, జూన్01: ప్రభాతవార్త:



కార్మికుల కనీస వేతన చట్టాల అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి రాములు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ఆదివారం పార్టీ, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ప్రజా పోరాటాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ద కాలం పూర్తి చేసుకుందని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం, ప్రజా ఉద్యమాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ చురుకైన పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ప్రజా చైతన్య పోరాటాల్లో బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణ రెడ్డి, గడ్డం తిరుపతిరెడ్డి వంటి సాయుధ పోరాట యోధులు అమరులైనారన్నారు. స్వర్గీయ చెన్నమనేని రాజేశ్వరరావు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన సమయంలో అనేక మంది పేదలకు భూములు పంపిణీ చేశామని తెలిపారు. కార్మిక, ప్రజా ఉద్యమాల్లో ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈనెల 14న జిల్లా కేంద్రంలో నిర్వహించే మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ మర్రి విజయ, నాయకులు బండపల్లి లక్ష్మణ్, ఇందిరా, కొమరవ్వ, లావణ్య, రాజవ్వ, గడ్డం మల్లవ్వ, లలిత, బొద్దు నర్సయ్య, మల్లేశం, రాజేశ్వరి, పద్మ, మల్లవ్వ, రేణుక, రాజవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### -మరిపెడ ఎస్సై బొలగాని సతీష్

మరిపెడ, మార్చి5, ప్రభాతవార్త:

వ్యాపారులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని మరిపెడ ఎస్సై బొలగాని సతీష్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని గిరిపురం క్రాస్‌రోడ్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో డీలక్స్ ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా మండలంలోని వీరారం శివారు దంటకుంట తండాకు చెందిన భూక్య యోగి, పూసలతండాకు చెందిన వారు ఒక క్వింటా నల్లబెల్లం, 10కేజీల పటిక కనిపించిందన్నారు.

# గుంతలతో అధ్వాన్నంగా మారిన కేశనపల్లి-ఓడేడు రోడ్డు

- శంకుస్థాపన చేసి రెండు నెలలైనా పనులు ప్రారంభించకపోవడం విచారకరం
- సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం



ముత్తారం, ప్రభాతవార్త:
ముత్తారం మండలం కేశనపల్లి-ఓడేడు రోడ్డు గుంతలతో అధ్వాన్నంగా ఉందని సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓడేడు-కేశనపల్లి మీదుగా మంథని వరకు ప్రధాన రోడ్డుపై నిత్యం వేలాది వాహనాలు, బస్సులు, లారీలు వెళ్తుంటాయని, ఇందులో ప్రయాణం చేసే వారు గుంతల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్డుపై ఎర్ర మొరం పోయడం వల్ల వాహ నాల రాకపోకలతో దు మ్ము, దూళితో రోడ్డు పక్కన ఉన్న గ్రామాల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. అదేవిధంగా రోడ్డు పక్కన ఉన్న దుకాణాల నిర్వహకులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. వర్షం వస్తే ఈ రోడ్డు అంతా బురదమయంగా మారడం, ఈ క్రమంలో ప్రయాణం చేసే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ మార్గంలో రహదారి నిర్మాణం కోసం మంత్రి శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేసి రెండు నెలలు గడిచినా ఇంత వరకు రోడ్డు పనులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించడంలో అధికారుల నిర్లక్ష్యమా, కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి రోడ్డు పనులు వెంటనే ప్రారంభించి, ప్రజలకు, వాహనదారులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

# మంథని వార్త



## మృతుని కుటుంబానికి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన బియ్యాని లింగయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం పరామర్శించారు. లింగయ్య చిత్ర పటానికి ముందుగా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, సింగల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, నాయకులు బియ్యాన్ని రాజు తదితరులున్నారు.

## ఘనంగా జగతి నవల ఆవిష్కర రచయితలకు సన్మానం

మంథని ప్రభాతవార్త:



ఉదయ సాహితి తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం పలువురు రచయితలు, కవులు సమక్షంలో గౌరోజు అనుశ్రీ రచించిన జగతి ను ఆవిష్కరించారు. ఆదివారం గోదావరిఖని గణేష్ ఫంక్షన్ లో నిర్వహించిన సాహితీ కార్యక్రమంలో ఉదయ సాహితీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దాస్యం సేనాధిపతి, ప్రముఖ రచయిత్రి నెల్లుట్ల రమాదేవి లు సమక్షంలో జగతి నవలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన పలువురు కవులను రచయిత్రీ లను ఉదయ సాహిత్య సంస్థ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కవులు గౌరోజు అనుశ్రీ, కోమురోజు మాధవి తో పాటు పలువురు కవులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గెట్ టు గెదర్

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానం లో ప్రతి రోజు ఉదయం వాకింగ్ చేసే వారు ఆదివారం స్థానిక ఎస్ ఎల్ బి ఫంక్షన్ హాల్ లో కుటుంబ సభ్యులతో గెట్ టు గెదర్ కార్యక్రమం నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాకర్ సభ్యుడు అవధాని మోహన్ శర్మ కాళేశ్వరం దేవస్థానం చైర్మన్‌గా నియమితులై సరస్వతి పుష్కరాలు విజయవంతం చేసినందుకు సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కొము రవెల్లి విజయకుమార్, ఏం ఎస్ రెడ్డి, స్వామి తో పాటు పలువురు పాల్గొ న్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్న దంపతులు

ముత్తారం, ప్రభాతవార్త:



పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 2018లో మంథనిలో పేదింటి ఆడబిడ్డలకు సంప్రదాయ పద్ధతిలో జరిపిన సామూహిక వివాహాల్లో ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన పందుల కోమలత దేవేందర్‌ల వివాహం జరిగింది. ఆదివారం ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌ను వారు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. తల్లిదండ్రులు లేకపోయిన మేనమామలా ముందుండి పెండ్లి చేశారని, తాము పిల్లాపాపలతో చల్లగా ఉన్నామని, ఇలానే పుట్ట మధూకర్ చల్లని దీవెనలు తమపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, సింగల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, నాయకులు బియ్యాన్ని రాజు తదితరులున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:





ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సూచించారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని అమర్ నగర్‌లో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్‌ను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరామరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని, అదేవిధంగా పట్టణ ప్రాంతంలోని పేద, విద్యార్థులకు ఫీజులు అందుబాటులో ఉండే విధంగా, అదేవిధంగా నాణ్యమైన విద్య అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని స్కూల్ మేనేజ్మెంట్ ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లోగిళ్ళ మల్లయ్య, మస్రత్, కార్యకర్తలు, స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు

## దుర్గానగర్‌లో ఆత్మీయ సమ్మేళనం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని గాంధీనగర్‌లో గల గీతాంజలి హైస్కూల్ 2003-2004లో 10వ తరగతి బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక మార్కండేయ కాలనీ దుర్గా నగర్‌లోని లక్ష్మీ ప్రసన్న కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. 21 సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడో ఉద్యోగాలు, వ్యాపారాల రీత్యా స్థిరపడిన వారంతా ఒకచోట కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ వారి జీవన స్థితిగతులను తెలుసుకొని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపా ధ్యాయుని, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కంది రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణ స్థల పరిశీలన

మధిర జూన్ 1 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క కృషితో మటూరు గ్రామంలో 26.07 కోట్లతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ శంఖు స్థాపన ఏర్పాటు పనులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పరిశీలించారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, కొట్టే విజయలక్ష్మి కొట్టే వెంకట్రావమ్మ విద్యుత్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మంథని నుండి జమ్మికుంటకు బస్సు పునరుద్ధరణ

మంథని ప్రభాతవార్త:

మంథని నుండి జమ్మి కుంటకు ఆర్టీసీ బస్సు ను ఆదివారం నుండి తిరిగి పున ప్రారంభం చేసినట్లు మంథని డిఎం శ్రావణ్ కుమార్ తెలిపాడు. ఈ బస్ ప్రతిరోజు మంథని నుండి బయలుదేరి వయా ముత్తారం ,కాల్వ శ్రీరాంపూర్, జమ్మికుంట మీదుగా హుజురాబాద్ వరకు రెండు ట్రిప్పులు నడపబడును. మొదటి ట్రిప్పు ఉదయం 6. 15 ని.లకు బయలుదేరి ఓడేడులో 7 గంటలకు ఉండును. అలాగే రెండో ట్రిప్పు మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి ఓడేడు లో 2.40 ని. లకు ఉండును. అలాగే హుజురాబాద్ నుండి మొదటి ట్రిప్పు ఉదయం 10 గంటలకు రెండవ ట్రిప్పు 5.40 నిమిషాలకు నడుస్తుందని ఆయన తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు ఉపయోగించు కోవాలని అయన కోరారు.

## రామగుండం కమిషనరేట్‌లో ఏడుగురికి ఉత్తమ సేవా పతకాలు

### - పెద్దపల్లి డిసిపికి తెలంగాణ పోలీసు సేవా పతకం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం మహోన్నత, సేవా పతకాలను ప్రకటించింది. ఇందులో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి, మంచిర్యాల డివిజన్‌లకు చెందిన అధికారులు, సిబ్బంది 07 గురికి ఉత్తమ సేవ, సేవ పతకాలను ప్రకటించింది. తెలంగాణ స్టేట్ పోలీస్ మహోన్నత సేవా పతకంకు రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ బి.శ్రీనివాస్ రావు ఎంపిక కాగా, తెలంగాణ స్టేట్ పోలీస్ సేవా పతకంకు పెద్దపల్లి జోన్ డిసిపి పి.కరుణాకర్, బెల్లంపల్లి సిఎఆర్ ఎసిపి సిహెచ్.ప్రతాప్ రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి.సహదేవ్ సింగ్, గోదావరిఖని టూటౌన్ ఎఎస్ఐ ఎస్.సుధాకర్, రామగుండం ట్రాఫిక్ ఎఎస్ఐ వి.మల్లేశం, గోదావరిఖని వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్స్ (వర్టికల్స్) ఎం.సత్య పతకాలకు ఎంపికయ్యారు. అదేవిధంగా ఉత్తమ సేవా పథకంకు ఆర్ ఎస్ఐ ఆర్.శ్రీహరి, ఎఆర్ ఎస్ఐ ప్రకాష్‌లు ఎంపికయ్యారు.

## డ్రైనేజిలో నిండిన చెత్తను తొలగించండి

### మెయిన్ రోడ్లలోనే పారిశుధ్యం పనుల నిర్వహణ

వీర్నపల్లి ప్రభాతవార్త:



మండల కేంద్రంలో మురికి నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా ఇండ్లలో నుండి వచ్చే మురికి నీరు రోడ్లపైకి రాకుండా ప్రజాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో ప్రభుత్వ ధనాన్ని ఖర్చు చేసి నిర్మిస్తున్న డ్రైనేజిలు కొన్ని వార్డుల్లో ఉన్న డ్రైనేజిలను పూర్తిగా మట్టితో పూడ్చివేయాడంతో వర్షాలకు అలాగే ఇండ్ల నుండి వచ్చే చెత్త చెదారంతో దుర్గం వాసన వెదజల్లుతు ఉండి ప్రజా ఆరోగ్యాన్ని దెబ్బతిస్తున్న వీర్నపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంబంధిత సిబ్బంది పట్టించు కోవడం లేదని, గ్రామ పంచాయతీ నిర్మించిన మోరిని ఎలా పుడ్చురాని గ్రామ ప్రజలు అంటున్నారు, ఇప్పటికైనా కుమ్మరి దేవయ్య గిర్నీ ముందు నుండి గడ్డం దేవయ్య రైస్ మిల్ ముందు వరకు ఉన్న డ్రైనేజిలో ఉన్న మట్టి చెత్తను తొలగించే లాగా చర్యలు తీసుకోని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామ ప్రత్యేక అధికారి, మండల ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శిలను ప్రజలు కోరుతున్నారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

చిట్యాల, మార్చి 5 ప్రభాతవార్త :

మండలంలోని చైన్ పాక గ్రామానికి చెందిన పెద్ది కిష్ట స్వామి (59) అనే వ్యక్తి ఎంజీఎం లో చికిత్స పొందు తూ మృతి చెందిన ట్లు రెండవ ఎస్ ఐ ఈశ్వరయ్య తెలిపారు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కిష్ట స్వామి మద్యం సేవి ంచి ఇంటికి వచ్చాడు. అతని భార్య మద్యం తాగితే కుటుంబం ఎలా గడుస్తుందని అన్నట్లు చెప్పారు. దీంతో మనస్థాపానికి గురైన కృష్ణ స్వామి ఇంట్లో గుర్తుతెలియని క్రిమిసంహారక మందు తాగి ఈనెల 2 న ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడని మృతుడి భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిషాత్మకమైన 5 పోలీస్ పతకాలను అందుకోనున జిల్లా పోలీసులు

### - పోలీస్ పతకాలకు ఎంపిక అయినవారిని అభినందించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలు ఎంపిక అయన పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ అభినందించారు. విధి నిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే వారికి గుర్తింపు వస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించి విధినిర్వహణలో నిజాయితీని కనబరుస్తూ మరెన్నో పథకాలు అందుకోవాలని ఎస్పి గారు ఆకాంక్షి ంచారు.

### ఉత్తమ సేవా పథకం

టిఆర్ఎస్ఐ । రామస్వామి (డి ఎ)డిస్టిక్ ఆర్మ్డ్ రిజర్వ్ జగిత్యా. ఏఎస్ఐ శ్రీనివాస్ డిస్టిక్ స్పెషల్ బ్రాంచ్(ఎస్ బి) జగిత్యాలసేవా పథకం. ఎం డీ జమీల్ అహ్మద్, ఏ ఏ స్ ఐ మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ గిను 6న రసింహారెడ్డి, ఎ ఎస్ ఐమెట్ పల్లి ఎస్ బిక్షపతి, ఎ ఎస్ ఐ డిస్టిక్ స్పెషల్ బ్రాంచ్ ఏం సత్తయ్య, ఏఎస్ఐ కోరుట్ల ఎస్.శ్రీనివాస్, ఏ ఆర్ ఎస్ ఐ డి ఆర్ ఏలో 9 జగిత్యా.ఎం.మల్లారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మల్యాల. నాయక్, హెడ్ కానిస్టేబుల్ కథలాపూర్ డి.శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ కథలాపూర్ జి.రవి, హెడ్ కానిస్టేబుల్ మల్యాల మహమ్మద్ ఇలియాస్ అహ్మద్, హెడ్ కానిస్టేబుల్ మేడిపల్లి ఎస్.నాగన్న, ఆ వాహెడ్ కానిస్టేబుల్ జగిత్యాల బి.మల్లారెడ్డి, ఏ ఆర్5హెడ్ కానిస్టేబుల్ డి అర్ ఈ జగిత్యాల కే రాజమోళి, హెడ్ కానిస్టేబుల్ గొల్లపల్లి ఎస్.తనోబా, హెడ్ కానిస్టేబుల్ ఇబ్రహీంపట్నం . బి. ప్రకాష్, హెడ్ కానిస్టేబుల్ మెట్‌పల్లి.

## జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయ: కలెక్టర్

*భూపాలపల్లి రూరల్, మార్చి 05, ప్రభాతవార్త:*

జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా అవసరం అని, టీ.ఎస్.జె.యూ జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయమని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీ.ఎస్.జె.యు) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా పత్రాలను అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,ఎన్ యుజె(ఐ)జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ ఆధ్వర్యంలో టీఎస్ జెయు జిల్లా కమిటీ సభ్యులు కలసి జర్నలిస్టుల దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జర్నలిస్టులకు టీ.ఎస్.జె.యు ఆధ్వర్యంలో రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం సంతోషకరమని అన్నారు. విధి నిర్వహణలో రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా వార్తా సేకరణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు.అలాంటి సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు,గట్టు రవీందర్,సంయుక్త కార్యదర్శులు పల్నాటి రాజు,కడపాక రవి,కోశాధికారి గా సంగెమ్ శేఖర్,ఆర్గనైజ్ సెక్రెటరీ మారేపల్లి చంద్రమోళి,బొల్లపెల్లి.జగన్,ఈసి సభ్యుడు కె.దేవేందర్ మీడియా ఇంచార్జి కార్యూరి సతీష్.. తదితరులు పాల్గొన్నారు

## కుమ్మరిసంఘం నూతన కమిటీ ఎన్నిక

మరిపెడ,మార్చి5,ప్రభాతవార్త:

మరిపెడ మడలంలోని రాంపురం గ్రామంలో కుమ్మరిసంఘం జిల్లా అధ్యక్షులు అలువాల వెంకన్న, మండల అధ్యక్షుడు కొయ్యాడ రామయ్య ఆధ్వర్యంలో బుధవారం కుమ్మరిసంఘం గ్రామకమిటీని ఎన్నుకున్నారు. గ్రామకమిటీ గౌరవ అధ్యక్షులుగా అలువాల రామ్మూర్తి, గౌరవ సలహాదారు అలువాల యాదగిరి, గ్రామ అధ్యక్షులుగా అలువాల యాదగిరి, యాకయ్య, ప్రధాన కార్యదర్శి అలువాల సైదులు, కోశాధికారి సిలువేరు మహేష్, మండల బాధ్యులుగా గంగాధరి రమేష్, ప్రచార కార్యదర్శి చలిగంటి వీరంజిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ధర్మపురి వార్త

## తెదేపా మండల అధ్యక్షుడిగా రవి

గొల్లపల్లి, ప్రభాతవార్త :





తెలంగాణ తెలుగుదేశం పార్టీ గొల్లపల్లి మండల అధ్యక్షుడిగా మండలంలోని మల్లన్నపేట కు చెందిన గర్వందుల రవి ని నియమిస్తూ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓరగంటి బార్గవరాం నియామకం పత్రం అందజేశారు. ప్రధాన కార్యదర్శిగా సాంబారి సంతోష్,ఉపాధ్యక్షులు ఊటుకూరి సుధాకర్ రెడ్డి,కార్యనిర్వాహక కార్యదర్శులుగా రాగల్ల శంకర్,ముదాము లక్ష్మీ మ్రరాజ్యం,సాన స్వామి,కొలగాని రామయ్య,కార్యదర్శులుగాకొప్పుల స్వామి,రంగు గంగయ్య,కోశాధికారిగా. ఉల్లెంగుల నందు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం బార్గవరాం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ అని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పార్టీని స్వర్గీయ ఎన్ టి ఆర్ స్థాపించారని తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నలుదిశలా చాటిన మహనీయుడని కొనియాడారు. పార్టీ అభిమానులు,సానుభూతి పరులను కలిసి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయాలని సూచించారు.నూతన అధ్యక్షుడు రవి మాట్లాడుతూ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తానని అన్నారు.నియామకానికి సహకరించిన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలం లోని శంకర్ రావుపేట గ్రామంలో పద్మశాలి సంఘం సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సంఘ సభ్యుల సమక్షం లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అనుమల్ల నారాయణ, ప్రధాన కార్యదర్శిగా,వడ్లకొండ లక్షీ ్మ రాజం,కోశాధికారి ఏను గందుల జలంధర్ ను ఏకగ్రీవంగా సంఘం సభ్యుల సమక్షంలో ఎన్నుకొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ సభ్యుల సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు

## శివసాయి క్రషర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

కురవి,మార్చి5,ప్రభాతవార్త:

అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న శివసాయి క్రషర్ నిర్వహిస్తున్న యజమానిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సంబందిత వినతిపత్రాన్ని తహశీల్దారు సునిల్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ అనుమతులు ఒకచోట నామమాత్రంగా తీసుకొని మరోచోట ఎక్కువ విస్తీర్ణంలో క్రషర్ నడుపుతూ పంటపొలాలకు నష్టం చేకురుస్తున్న శివసాయి క్రషర్‌మిల్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. జనావాసాలకు దగ్గరగా ఉండడంతో బాంబుబ్లాస్టింగ్ మూలంగా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తక్షణమే పరిమిత అనుమతిని కూడా రద్దుచేసి అక్రమంగా క్రషర్ నడిపించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు.

# రాజన్న కోడెల సంరక్షణ సక్రమంగా చూడాలి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-కలెక్టర్ ఆధ్వర్యంలో 32 మందికి ఒక్కొక్కరికి రెండు చొప్పున 64 కోడెల పంపిణీ**

**-కోడెల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను దగ్గరుండి ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్న కలెక్టర్**



వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడెల సంరక్షణ సక్రమంగా చూడాలని, కోడెల సంరక్షణ కు పకడ్బందీగా అన్ని చర్యలు తీసుకుంటు న్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. వేములవాడ తిప్పాపూర్ లో ఉన్న శ్రీ రాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని 32 జతల కోడె పిల్లలను అర్హులైన రైతులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోశాల ఆవరణ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకోడెలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు. వాటి నిర్వహణ తదితర అంశాల్లో ఏమైనా పక్కదారి పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోశాల ఆవరణలో లోతుగా ఉన్న స్థలంలో మట్టిని పోయిస్తూ చదును చేస్తున్నామని తెలిపారు. కోడెలకు మెరుగైన దాణా, పచ్చిగడ్డి అందించేలా ప్రణాళికలు సిద్ధం చేశా మని గడ్డిని కోడెలకు అందిస్తున్నామని వివరిం చారు. పశు వైద్యాధికారుల బృం దంతో జీవాలకు వైద్యం అందిస్తూ పర్యవేక్షి స్తున్నామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాధాభాయి, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఈఓ వినోద్ రెడ్డి, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, తదితరులు ఉన్నారు.

# గత బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:



గత బిఆర్ఎస్ పాలకులు పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ప్రభుత్వ విప్ ,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం లక్ష్మణ్ కుమార్ పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున మరికొన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం అధికారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటామని , అలాగే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు, నూతన రేషన్ కార్డ్ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు అందించడం జరుగుతుందని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలకులు ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ప్రతి పేదవాడు సన్నబియ్యంతో భోజనం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. కాంగ్రెస్



ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యోగ అవకాశాలు పెరిగాయని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం గురించి చేస్తుందని అన్నారు. గత పాలకులు అనవసరమైన వాటిపై ఖర్చులు చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, వారు చేసిన అప్పులకు ప్రస్తుత.ప్రభుత్వం ప్రతినెల 6 వేల కోట్ల వడ్డీ చెల్లిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తుందని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గతేడాది క్రితం రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయిన పాత్రికేయుడు అక్కనపెల్లి బాబు కుమార్ కు జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ నుండి మంజూరైన రూ.1 లక్ష చెక్కును జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.సురేందర్ కుమార్‌తో కలిసి బాబు కుమార్‌కు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, జక్కు రవీందర్,కుంట సుధాకర్, అప్పం తిరుపతి, సగణేష్, సుముక్ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులకు ఘన సత్కారం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులకు ఘనమైన సత్కారం లభించింది జ్ఞాన సరస్వతి ఆలయానికి అనుబంధంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొని విశిష్టమైన సేవలను అందిస్తున్నారు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ఆధ్యాత్మిక సామాజిక సేవలను అందించడంతోపాటు ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుమల తిరుపతి దేవస్థానము కొండగట్టు వేములవాడ భద్రాచలం కరీంనగర్ పట్టణంలోని పలు ఆలయాలలో గత మూడు సంవత్సరాలుగా ఆధ్యాత్మిక సేవలను ఈ జ్ఞాన సరస్వతి సేవాదళ్ బృందం అందిస్తున్నారు ఈ నేపథ్యంలో లోకమాత అహల్యాబాయ్ హోల్కర్ జయంతి ఉత్సవ వారోత్సవాలలో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో నగునూరులో నిర్వహించిన కార్యక్రమాలలో సేవాదళ్ సభ్యులను ఘనంగా సన్మానించారు ఈ మేరకు భగవత్ భక్తులైన భజన సంఘాల సమ్మేళనాన్ని నిర్వహించారు అఖిలభారత సమరసత కళా ప్రముఖ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ వేదిక జిల్లా అధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులను ఘనంగా శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు ఈ సందర్భంగా వారిని జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు వారికి ఆశీర్వచనాలను అందజేసి అభినందించారు ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ బృంద నాయకులు దండే రమాదేవి బి విజయలక్ష్మి పి రమాదేవి జి తిరుమల బి సరోజన పి రమాదేవి ఎస్ రాజమణి పి శారద వసంత జి అరుణ తదితరులు పాల్గొన్నారు



# పెద్దపల్లి డిసిపికి తెలంగాణ పోలీసు సేవా పతకం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహోన్నత, సేవా పతకాలను ప్రకటించింది. ఇందులో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి డివిజన్ డిసిపి పుల్ల కరుణాకర్‌కు తెలంగాణ పోలీసు సేవా పతకం ప్రకటించింది. 2010 బ్యాచ్‌కు చెందిన గ్రూప్ 1 ఆఫీసర్‌గా ఉద్యోగం పొందారు. ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా ప్రొద్దుటూర్‌లో మొదట పోస్టింగ్ చేపట్టారు. అనంతరం షాద్ నగర్, హైదరాబాద్ సిఐడిలో డీఎస్పీగా పని చేసి, జగిత్యాల డీఎస్పీగా, 2017లో ఎఎస్పీగా పదోన్నతి పొంది హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి విధులు నిర్వహించారు. అనంతరం 2021 మార్చిలో డిసిపిగా పదోన్నతి పొంది ఈస్ట్ వరంగల్ పని చేసి, అనంతరం భూపాలపల్లి ఎస్పీగా విధులు నిర్వహించారు. అదేవిధంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో డిసిపిగా విధులు నిర్వహించి అనంతరం ఇటీవల జరిగిన బదిలీల్లో రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి డిసిపిగా బదిలీపై వచ్చారు. కాగా తెలంగాణ పోలీసు సేవా పతకంకు ఎంపికైన పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్‌ను ఈ సందర్భంగా రామగుండం సిపి అంబర్ కిషోర్ అభినందించారు. తనను తెలంగాణ పోలీసు సేవా పతకంకు ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి డిసిపి పుల్ల కరుణాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# కోడెల సంరక్షణకు నూతన గోశాల నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టాలి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు సూచన**

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ఎంతో ప్రీతికరమైన రాజన్న కోడెల సంరక్షణ కోసం అత్యాధునిక వసతులతో, సువిశాలమైన నూతన గోశాల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు, అధికారులకు సూచించారు. ప్రభుత విప్ ఆది శ్రీనివాస్ ఇటీవల ఖతార్ పర్యటనలో భాగంగా తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని రాష్ట్రానికి తిరిగి వచ్చిన నేపథ్యంలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల 200 కోట్లతో వేములవాడ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయడం పట్ల, ఇటీవల ఎఐసిసి ప్రకటించిన కమిటీల్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ, డిలిమిటేషన్ కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఖతార్ పర్యటన వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. రాజన్న ఆలయంలో జరుగబోయే అభివృద్ధి, గోశాలలో జరుగుతున్న పలు అంశాలపై ముఖ్యమంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోశాలలోని కోడెలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని, అత్యాధునిక వసతులతో సువిశాలమైన స్థలంలో నూతన గోశాల నిర్మాణం కోసం స్థల సేకరణ చేయాలని వారు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కోడెలు మృతి చెందడం బాధాకరమని, ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా, కోడెలు అనారోగ్యం భారీన పడకుండా ప్రభుత్వం తరుపున, ఆలయం తరుపున తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.